

ఏపీకి రెయిన్ అలర్ట్..!

3 రోజులు భారీ వర్ష సూచన..

# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ పేజీలు : 8 సంపుటి : 13 - సంచిక 181 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ గురువారం 14- 11 - 2024 వెల-2






### ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన

## బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్

**చంద్రబాబును డైనమిక్ నేతగా అభివర్ణించిన బ్రిటీష్ హైకమిషనర్**

**టెక్నాలజీ పట్ల అనురక్తి ఉన్న నాయకుడని కితాబు**

**చంద్రబాబును కలవడం సంతోషదాయకమని వెల్లడి**

భారత్ లో బ్రిటన్ హైకమిషనర్ లిండీ కామెరాన్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. దీనిపై ఆమె సోషల్ మీడియాలో స్పందించారు. డైనమిక్ నేత, టెక్నాలజీపై బాగా పట్టున్న వ్యక్తి, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడంతో సంతోషదాయకమని పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి, భారతదేశ పురోగతి పట్ల ఆయన విలువైన ఆలోచనల గురించి తెలుసుకోవడం ఈ భేటీ వెనుక ఉద్దేశమని వెల్లడించారు.

యూనివర్సిటీల మధ్య ఒప్పందాలు, లోతైన సాంకేతిక పరిజ్ఞానం, గ్రీన్ ఎనర్జీ, ఆరోగ్య సేవల రంగం వంటి అంశాల్లో పరస్పర ప్రయోజనాల దిశగా బ్రిటన్-భారత్ మధ్య భాగస్వామ్యం బలోపేతం చేసుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని లిండీ కామెరాన్ వివరించారు.

ఆమె తన ట్వీట్ తో పాటు సీఎం చంద్రబాబును కలిసిన ఫోటోను కూడా పంచుకున్నారు.

## రాజుగారి గది చుట్టూ వీడని రహస్యం..!

### రుషికొండ నిర్మాణానికి సంబంధించిన ఫైళ్లు మాయం..!



రాజుగారి గది చుట్టూ రహస్యం వీడటం లేదు. వెబ్ సిరీస్‌లో ట్విస్టుల మాదిరిగా ఒక్కో ట్విస్ట్‌తో..సిత్రాల మీద సిత్రాలు వెలుగు చూస్తున్నాయి. రుషికొండ కట్టడాలపై ఏదో ఒక న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. రత్నభండార్ రహస్యానికి మించి రుషికొండ భవనాలపై కొత్త కొత్త అప్డేట్స్ వెలుగులోకి వస్తున్నాయి. ఇక ఆ రాజ భవనానికి సంబంధించిన కీలకమైన ఫైళ్లు మాయమవడం సెన్సేషన్ అవుతోంది. కోట్ల రూపాయల విలువ చేసే ఫర్నీచర్ కూడా గాయబ్ అయినట్లు తెలుస్తోంది. రుషికొండ రహస్యం వీడేదెప్పుడు.? ఆ కట్టడాలు, ఫైళ్లు, ఫర్నీచర్ చుట్టూ నీలినీడలు ఎందుకు.?

వివరాలు 2లో



## సైలెంట్ కిల్లర్

**చక్కెర వ్యాధి ప్రాణాంతకం**


**ఏటా పెరుగుతున్న మధుమేహ బాధితులు**

**పట్టణాల్లో 50 శాతం**

**నేడు వరల్డ్ డయాబెటిక్ డే**

కర్నూలు హాస్పిటల్, నవంబరు 13
పల్లె వెలుగు న్యూస్

వివరాలు 2లో



## గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 . (నంది పత్రిక ):

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ రాజ్ భవన్ నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .

## రేషన్ మాఫియా అక్రమార్కులకు మంత్రి నాదెండ్ల వార్నింగ్

**రేషన్ అవినీతిపరుల అరెస్టులు తప్పవన్న మంత్రి నాదెండ్ల**

**కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేసినట్టు వెల్లడి**

**60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సాధీనం చేసుకున్నామని వివరణ**

**అక్రమ రవాణా జరగకుండా ప్రజల భాగస్వామ్యం అవసరమని పిలుపు**

2లో



## కూటమి ప్రభుత్వ బడ్జెట్ పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

ఈ నెల 11న ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగా, అదే రోజున కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ. 2.94 లక్షల కోట్లతో బడ్జెట్ సమర్పించారు. ఇందులో మూలధన వ్యయం రూ. 32,712 కోట్లు కాగా, ద్రవ్యలోటు రూ. 68,743 కోట్లు అని పేర్కొన్నారు.

-మిగతా2లో



**ఈ నెల 11న బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం**

**గవర్నర్ తో కూడా అబద్ధాలు చెప్పించారన్న జగన్**

**చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అంటూ విమర్శలు**

**మోసాలు బయటపడతాయనే బడ్జెట్ ఆలస్యం చేశారని ఆరోపణ**

## ఝార్కండ్ లో కొనసాగుతున్న తొలి విడత పోలింగ్

**ఝార్కండ్ అసెంబ్లీకి రెండు విడతల్లో పోలింగ్**

**ఝార్కండ్ అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలు**

**నేడు తొలి దశలో 43 స్థానాలకు ఎన్నికలు**

**మధ్యాహ్నం ఒంటి గంటకు 46.25 శాతం పోలింగ్**





ఝార్కండ్ అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభమయ్యాయి. నేడు తొలి విడత పోలింగ్ జరుగుతోంది. ఝార?ండ్ అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలు ఉండగా... నేడు మొదటి దశలో 43 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ 43 నియోజకవర్గాల్లో 683 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 46.25 శాతం పోలింగ్ నమోదైంది.

-మిగతా2లో

## ఆడవాళ్లను ఏమైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరు... హోంమంత్రి అనిత

**తల్లి, చెల్లిపై పోస్టులు పెట్టిన వాళ్లను జగన్ ఏమీ చేయలేకపోయారన్న అనిత**

**కానీ, కూటమి ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకుంటోందని వెల్లడి**

2లో

**కొన్ని పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయని ఆవేదన**

**ఎలాంటి వాళ్లకు మద్దతిస్తున్నారో ఆలోచించుకోవాలని జగన్ కు హితవు**



## ఆడవాళ్లను ఏమైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరు... హోంమంత్రి అనిత

వైఎస్ విజయమ్మ, షర్మిలపై సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో జగన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదంటూ ఏపీ హోంమంత్రి అనిత విమర్శనాస్త్రాలు సంధించారు. ఆడవాళ్లను ఏమైనా అంటే రాయలసీమ వాసులు ఊరుకోరని... కానీ సొంత తల్లిని, చెల్లిని తిట్టిన వాళ్లను మీరు ఏమీ చేయలేకపోయారంటూ ఎత్తిపొడిచారు.

మీ తల్లిని, మీ చెల్లిని తిట్టిన వాళ్లను ఇప్పుడు మేం అరెస్ట్ చేస్తున్నాం అని వెల్లడించారు. ఎలాంటి వారికి మీరు మద్దతు ఇస్తున్నారో ఓసారి ఆలోచించుకోవాలని అని జగన్ కు హితవు పలికారు.

సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు చూస్తే దారుణంగా ఉన్నాయని హోంమంత్రి అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి జడ్జిలను, వారి కుటుంబ సభ్యులను కూడా నోటికి వచ్చినట్టు మాట్లాడారని మండిపడ్డారు. ఆ సోషల్ మీడియా పోస్టులపై కోర్టు కూడా మొట్టికాయలు వేసిందని అన్నారు.

ఇటువంటి దుర్మార్గమైన పోస్టులు పెట్టేవారిని ఏం చేయాలో ప్రజలే చెప్పాలని అనిత వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన అనేకమంది టీడీపీ నేతలపై కేసులు పెట్టారని వెల్లడించారు.

## కూటమి ప్రభుత్వ బడ్జెట్ పై తీవ్రస్థాయిలో స్పందించిన జగన్

ఈ బడ్జెట్ పై తాజాగా వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో స్పందించారు.

ఈ బడ్జెట్ పత్రాలు చూస్తే చంద్రబాబు డ్రామా ఆర్టిస్ట్ అనే విషయం అర్థమవుతుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా, ఇప్పుడు బడ్జెట్ ప్రవేశపెట్టారని, బడ్జెట్ ప్రవేశపెడితే మోసాలు బయటపడతాయని ఇన్ని నెలలు జాప్యం చేశారని వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వ హయాంలో... ఏపీ అప్పుల్లో శ్రీలంకను మించిపోతోందని తప్పుడు ప్రచారం చేశారని, ఇదే అంశాన్ని దత్తపుత్రుడితోనూ మాట్లాడించారని జగన్ వెల్లడించారు. ఎన్నికల ముంగిట రాష్ట్రం అప్పులు రూ.14 లక్షల కోట్లు అని ప్రచారం చేశారని, చంద్రబాబు అధికారంలోకి వచ్చాక అవే అబద్ధాలను గవర్నర్ తో కూడా చెప్పించారని మండిపడ్డారు.

"మేం 2019లో అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం అప్పులు రూ.3.13 లక్షల కోట్లు. 2024లో మేం అధికారం నుంచి దిగిపోయే నాటికి అప్పులు రూ.6.46 లక్షల కోట్లు. చంద్రబాబు హయాంలో అప్పులు 19 శాతం పెరిగితే... మా హయాంలో పెరిగిన అప్పుల శాతం 15 మాత్రమే. ఇప్పుడు చెప్పండి... అప్పు రత్న పురస్కారం ఎవరికి ఇవ్వాలి? ఆర్థిక క్రమశిక్షణ పాటించింది ఎవరు?" అంటూ జగన్ ప్రశ్నించారు.

చంద్రబాబు ఇప్పుడు కూడా అబద్ధాలు చెబుతుండడం చూస్తుంటే సూపర్ సిక్స్ హామీలకు ఎగనామం పెట్టేట్టున్నాడని జగన్ దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు.... ఈ ఆరు నెలల్లోనే రూ.17 వేల కోట్ల మేర విద్యుత్ బిల్లులు బాదేశాడని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రానికి రిలయన్స్ వచ్చింది... మేం ఉన్నప్పుడే అంబానీ, అదానీ ఏపీకి వచ్చారు.... కానీ ఆ ప్రాజెక్టులన్నీ తామే తీసుకువచ్చినట్టు కూటమి నేతలు చెప్పుకుంటున్నారని జగన్ విమర్శించారు.

## ఝార్కండ్ లో కొనసాగుతున్న తొలి విడత పోలింగ్

సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. కొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ జరగనుంది.

ఇక, ఝార?ండ్ లోని మిగిలిన 38 స్థానాల్లో ఈ నెల 20న రెండో విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు.

గతంతో పోల్చితే ఈసారి ఝార?ండ్ లో ఎన్నికల వాతావరణం వాడీవేడిగా ఉంది. జేఎంఎం-కాంగ్రెస్-ఆర్జేడీ కూటమి అధికారం నిలుపుకోవడానికి సర్వశక్తులు ఒడ్డి ప్రయత్నిస్తుండగా... ఝార?ండ్ లో కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉంది.

## రాహుల్... ఒకసారి వెనుతిరిగి చూడండి!

ఆర్టికల్ మొదట్లోనే రాహుల్‌గాంధీ గారు "చరిత్ర నాకు తెలియదు" అని ఒప్పుకున్నందుకు సంతోషం (ఆంధ్రజ్యోతి %-% 06.11.2024). నిజమే, రాహుల్‌గాంధీ గారికీ, వారి కుటుంబానికీ భారతదేశ నిజమైన, సంస్కృతి సంప్రదాయాలతో కూడిన చరిత్ర తెలియదు.

ఈస్ట్ ఇండియా కంపెనీ భారత్‌ను అణిచివేసిందంటూ బ్రిటిష్ పెత్తనాన్ని కేవలం వాణిజ్య దోపిడీగా మాత్రమే చూపేటువంటి ప్రయత్నం చేశారు. కానీ భారతదేశాన్ని ఆర్థికంగానే కాదు, సామాజికంగా సాంస్కృతికంగా తీవ్రంగా ధ్వంసం చేసిన చరిత్ర ఈస్ట్ ఇండియా కంపెనీది. భారతదేశ సాంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థలను బ్రిటిష్ పాలన చిన్నాభిన్నం చేసిందని రాహుల్‌గాంధీ అంటున్నారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎక్కువ కాలం పరిపాలించింది మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మీ కాంగ్రెస్ పార్టీ%-% అలాగే మీ నాన్న, మీ నానమ్మ, మీ ముత్తాత ఇట్లా మీ కుటుంబంవాళ్లే! మరి వీరందరి పరిపాలనలో బ్రిటిష్ వారికి ధారాదత్తం కాబడిన సంస్కృతీ సాంప్రదాయాలని, భారతీయ ఆత్మను పునరుద్ధరించడంలో కాంగ్రెస్ పార్టీ దారుణంగా విఫలమైందని కూడా మీరు ఒప్పుకున్నట్టే!

కాంగ్రెస్ పార్టీకి రుచించని 'వందేమాతరం', 'భరతమాత' వంటి పదాలను రాహుల్‌గాంధీ తన రాతలలో చూపించడం శుభ పరిణామం, దాన్ని స్వాగతిస్తున్నాను. ఎందుకంటే మీ పార్టీ ద్వారా గెలిపించబడిన ఉపరాష్ట్రపతి వందేమాతరం గీతాన్ని ఆలపించడానికి మనసు ఒప్పక జాతీయ పతాకానికి నమస్కారం చేయడానికి మనసు రాక నిల్చుంటే భరతజాతి యావత్తు సిగ్గుతో తలవంచుకొని బాధపడినటువంటి ఘటన మీకు గుర్తు చేయాల్సినటువంటి సందర్భం ఇది. అలాగే దేశంలో గుత్తాధిపత్యాలు, కుబేరులు కేవలం 2014 తర్వాత మాత్రమే ఉద్భవించినటువంటి బ్రహ్మ పదార్థాలుగా రాహుల్ గాంధీ అభివర్ణించడం శోచనీయం. భారతదేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, పారిశ్రామికంగా మొట్టమొదటి గుత్తాధిపత్యం ఎవరు చెలాయించారన్నది ఆయన ఆత్మావలోకనం చేసుకోవాలి. 'లైసెన్స్ రాజ్యం' పేరుతో భారతదేశాన్ని అధోగతి పాలు చేస్తూ దేశీయ పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందకుండా అభాసుపాలు చేసిన చరిత్ర మీ ప్రభుత్వానిది కాదా?

మీరు చెప్పిన 'మార్కెట్ శక్తులు', లేదూ 'బడా వ్యాపారులు', వారితో అధికార సంబంధాలు మీ ప్రభుత్వ పాలనలోనే మొదలయ్యాయి. మీ ముత్తాత ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు టాటా సంస్థల వ్యవస్థాపకులు ఈ దేశంలో వ్యాపారం చేయడానికి మీ ముత్తాతను సంప్రదిస్తే వారి నుంచి వచ్చిన సమాధానం ఏమిటో టాటా వ్యవస్థాపకులు అనేక సందర్భాల్లో దేశ ప్రజలకు చెప్పిన ఉదంతం మీకు తెలియకుండా ఉండదు. ఇక దేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాన్ని నడిపిన మీ కుటుంబం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అధికారాన్ని మొత్తం మీ చెప్పు చేతుల్లో పెట్టుకొన్నది. బడా వ్యాపార సంస్థల అధినేతలతో లంచ్ పార్టీలు, డిన్నర్ పార్టీలలో ఎవరు ఎలాంటి లబ్ధి పొందారో చరిత్ర మనకు అనేక సాక్ష్యాలను ఇచ్చింది. దయచేసి వెనక్కి తిరిగి చూస్తే అవి మీకు కనపడతాయి.

అలాగే%-% రాహుల్‌గాంధీ చెప్పినట్టుగా సమాజంలో అట్టడుగున ఉన్న చిట్టచివరి బడుగు జీవిని ఉద్ధరించడమే మన ధ్యేయం కావాలన్నది గాంధీజీ లక్ష్యం కాదు. అది భారతీయ జనతా పార్టీ స్ఫూర్తి ప్రదాత, సిద్ధాంతకర్త స్వర్గీయ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతా సిద్ధాంతం. సమాజంలో చిట్టచివర ఉన్న వ్యక్తికి ప్రభుత్వం తొలి ఫలాలు అందించాలనేది బీజేపీ ప్రథమ ఆశయం.



# రాజుగారి గది చుట్టూ వీడని రహస్యం..!

**రుషికొండ భవనాలకు సంబంధించిన ప్రతీ విషయం చర్చనీయాంశం..**

అద్భుత కట్టడం చుట్టూ అంతులేని చర్చ కొలిక్కి రావడం లేదు. ఎన్నికలకు ముందు ఎన్నికలకు తర్వాత కూడా..ఆ సౌధం చుట్టూ ఆసక్తికర చర్చ జరుగుతోంది. రుషికొండ భవనాలకు సంబంధించిన ప్రతీ విషయం చర్చనీయాంశం అవుతోంది. అయితే ఇన్నాళ్లుగా ఆ భవనాలను దేని కోసం వాడుతారోనన్న చర్చ జరిగింది. కానీ ఇప్పుడు రుషికొండ నిర్మాణాల ఫైళ్లు, ఫర్నీచర్ లెక్కలు ఒక్కొక్కటిగా మాయమవుతున్నాయట. నిర్మాణ అనుమతుల ఫైళ్లు, కొన్ని కీలక పేపర్లు ఇప్పటికే కనిపించడం లేదంటున్నారు.

**దాదాపు రూ.50 కోట్ల విలువైన ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతర సామాగ్రి ఏమైంది?**

కొండపై గతంలో ఉన్న రిసార్టును కూలగొట్టేందుకు తీసుకున్న అనుమతుల ఫైళ్లు కూడా గయాబ్ అయినట్లు తెలుస్తోంది. పాత రిసార్టులో 80 గదులతో పాటు ఒక ఫంక్షన్ హాలు, బార్ అండ్ రెస్టారెంట్ ఉండేవి. వాటిల్లో ఉండాల్సిన దాదాపు రూ.50 కోట్ల విలువైన ఏసీలు, ఫ్రిజ్‌లు, ఇతర సామాగ్రి ఏమైందో తెలియక ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ అధికారులు తలలు పట్టుకుంటున్నారట. పాత రిసార్టును కూలగొట్టినప్పుడు అప్పటి అధికారులు ఈ సామాగ్రిని ఏం చేశారో తెలిపే ఫైల్ అందుబాటులో లేదు. పాత రిసార్ట్ సామాగ్రి వివరాలతో ఒక ప్రత్యేక ఫైల్ ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ దగ్గర ఉంటే..ప్రభుత్వం మారిన తర్వాత అది మాయమైనట్లు తెలుస్తోంది.

**రుషికొండ ధ్వంసం, కొత్త కట్టడాల నిర్మాణంలో వారిద్దరిదే కీలక పాత్ర..**

నిబంధనల ప్రకారం రిసార్ట్‌ను తొలగించే సమయంలో అందులోని సామాగ్రిని ఇతర రిసార్ట్‌లకు పంపడం లేదా వాటికి తగిన ధరను నిర్ణయించి, టెండర్ ద్వారా బయట మార్కెట్‌లో అమ్మడం చేయాల్సి ఉంటుంది. రుషికొండ విషయంలో టూరిజం అధికారులు ఈ నిబంధనలేవీ పాటించలేదట. రుషికొండపై రిసార్ట్స్ తొలగించే సమయంలో ఈడీగా ఉన్న మల్‌రెడ్డి, ఈఈ రమణ తూతూమంత్రంగా ఫైల్ నడిపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. రుషికొండ ధ్వంసం, కొత్త కట్టడాల నిర్మాణంలో వీరిద్దరిదే కీలక పాత్ర. ఒక్క ఫైల్ కూడా కార్పొరేషన్‌కు వెళ్లకుండా..సెక్రటేరియట్ నుంచి చక్రం తిప్పారని ఆరోపణలున్నాయి.

**డిప్యుటేషన్‌పై తెలంగాణ నుంచి ఏపీకి రాక..**

రుషికొండ నిర్మాణాల వెనక కీలకంగా వ్యవహరించిన మల్‌రెడ్డి 2019లో డిప్యుటేషన్‌పై తెలంగాణ నుంచి ఏపీకి వచ్చారు. అప్పట్లో ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసి మరీ ఆయనను రాష్ట్రానికి రప్పించారు. తిరిగి ఆయన తెలంగాణకు వెళ్లే సమయంలో కూడా ఇదే నిబంధనలు పాటించాలి. కానీ ఏపీటీడీసీ అధికారులు మాత్రం టూరిజం సెక్రటరీ అనుమతి లేకుండా, జీవో ఇవ్వకుండానే ఆయన్ను రిలీవ్ చేసేశారు. ఇప్పుడు ఆయన తెలంగాణలో రిపోర్టు చేసి రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్‌లో విధుల్లో చేరిపోయారు. రుషికొండ నిర్మాణాల్లో కీలక పాత్ర పోషించిన మరో అధికారి రమణ. ఇరిగేషన్ నుంచి డిప్యుటేషన్‌పై ఏపీటీడీసీకి వచ్చారు. ఇలా రుషికొండ భవనాల నిర్మాణంలో కీలకంగా పనిచేసిన ఆ ఇద్దరు అధికారులను వివరణ కోరకపోవడం చర్చనీయాంశం అవుతోంది.

ఇలా రుషికొండ సిత్రాలు అన్నీ ఇన్నీ కావు. ఆ కట్టడాలే పెద్ద వివాదాస్పదం అయితే అందులో వాడిన ఫర్నీచర్ చర్చనీయాంశం అవుతున్నాయి. రుషికొండ భవనాలకు వాడిన ప్రధాన ద్వారం తలుపు, కమోడ్, బాత్ టబ్‌లకు చేసిన ఖర్చు చూస్తే షాక్ కావాల్సిందే. మెయిన్ డోర్‌కు రూ.31 లక్షల 84వేలు ఖర్చు పెట్టగా%ౌ% ఇతర తలుపులు ఒక్కోదానికి రూ.17లక్షల 93వేలు ఖర్చు చేసినట్లు చెబుతున్నారు. అదే విధంగా బాత్ రూంలలోని ఒక్కో బాత్ టబ్‌కు పెట్టిన ఖర్చు రూ.12.38 లక్షలు కాగా.. వాష్ బేసిన్‌కు పెట్టిన ఖర్చు రూ.2.61 లక్షలని అంటున్నారు. ఇదే సమయంలో కాన్ఫరెన్స్ టేబుల్ ఖర్చు దాదాపు రూ.25 లక్షలు కాగా..ఇంగ్లీష్ లెటర్ యూ ఆకారంలోని టేబుల్ ఖర్చు రూ.53.73 లక్షలని అంటున్నారు. ఖర్చు, రాజభవనానికి మించిన వసతుల సంగతి అలా ఉంచితే..రుషికొండ ఫైళ్లు మాయమవడం మాత్రం చర్చకు దారి తీసింది. కూటమి అధికారంలోకి వచ్చాక ఫైళ్లు కనిపించకపోవడంపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. భవన నిర్మాణ అనుమతుల ఫైళ్లు, సైట్‌లో ఉన్న ఎన్ క్లోజర్స్ క్లియరెన్స్‌కు సంబంధించిన ఫైళ్లు కనిపించకపోవడంపై టూరిజం శాఖ ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది.

## సైలెంట్ కిల్లర్

చెక్కెర వ్యాధి ఆరోగ్యాన్ని మెల్లగా ధ్వంసం చేస్తుంది. అనేక ఇతర వ్యాధులు తీవ్రమయ్యేలా చేస్తుంది. ఒకప్పుడు 50 ఏళ్ల తర్వాత వచ్చే మధుమేహం ఇప్పుడు జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వల్ల 20 నుంచి 30 ఏళ్ల వాళ్లకు కూడా వస్తుంది. మధుమేహంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య 2006 నుంచి వరల్డ్ డయాబెటిక్ డేను నిర్వహిస్తోంది. 1972లో సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ ఇన్సులిన కనిపెట్టడంతో ఆయన పుట్టిన రోజు నవంబరు 14న వరల్డ్ డయాబెటిక్ డేగా జరుపుకుంటున్నారు.

డయాబెటిక్ వ్యాధి ఇటీవల చాలా తీవ్రమైంది. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో అధికంగా షుగర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోంది. పట్టణాల్లో 50 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 10 నుంచి 15 శాతంగా కనిపిస్తున్నది. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఎండోక్రైనాలజీ ఓపీ వారంలో మంగళ, శుక్రవారాల్లో ఉంటుంది. ప్రతి వారం 700 మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు వస్తున్నారు. ఇందులో టైప్-1 బాధితులు, చిన్నారులు 100 మంది ఉండగా.. మిగిలిన రోగులు 600 మంది టైప్-2 ఉన్నారు. ఇందులో టైప్-1 బాధితులకు ఎండోక్రైనాలజీ విభాగం నెలకు ప్రతి రోగికి రెండు వైల్స్ ఇవ్వగా.. టైప్-2 రోగులకు మందులను ఉచితంగా అందిస్తున్నది. 20 పడకల సామర్థ్యం ఉన్న ఎండోక్రైనాలజీ విభాగం ప్రతి వారం 10 నుంచి 15 మంది అడ్మిషన పొందుతుంటారు.

షుగర్ స్థాయి ఎలా ఉండాలంటే:

ఫ మన శరీరంలో చక్కెర స్థాయి పడగడుపున తినక ముందు 100 కన్నా తక్కువ ఉంటే మధుమేహం లేనట్లుగా భావించాలి. 126 పైన ఉంటే షుగర్ వ్యాధి ఉన్నట్లు గుర్తించి వైద్యులను సంప్రదించాలి.

ఫ తిన్న రెండు గంటల తర్వాత చక్కెర స్థాయిలు 140లోపు ఉంటే నార్మల్. 140 నుంచి 199 చక్కెర స్థాయి ఉంటే ప్రి డయాబెటిక్ ఉన్నట్లు భావించి జాగ్రత్తలు తీసుకోవాలి.

. తిన్న తర్వాత చక్కెరస్థాయి 200 దాటితే షుగర్ ఉన్నట్లుగా చెప్పవచ్చు.


. మూడు నెలల చక్కెర స్థాయి 7 శాతం కంటే తక్కువ ఉండేలా చూడాలి. 5.6 నుంచి 6.4 శాతం ఉంటే ప్రిడయాబెటిక్, 6.5 శాతం ఉంటే షుగర్ ఉన్నట్లు చెప్పవచ్చు.

ఫ తెల్ల అన్నం మహా ప్రమాదం: చెక్కెర వ్యాధిగ్రస్థులు పోషకాలు పుష్కలంగా ఉండే ఆహారం తీసుకోవాలి. వరి అన్నం తింటే చక్కెర స్థాయిలు విపరీతంగా పెరుగుతాయి. బ్రౌన రైస్, చిరుధాన్యాలు తినాలి. డయాబెటిక్ ఉన్న రోగులు సీతాఫలం, మామిడి, సపోట పండ్లన్ తినకూడదు. ఆపిల్, బొప్పాయ, దానిమ్మ, చీని పండ్లను తినవచ్చునన్నారు.

జిల్లాలో 1.44 లక్షల రోగులు: వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన ఎనసీడీ సర్వేలో జిల్లాలో 1.44 లక్షల మంది మధుమేహ రోగులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఏడాది జనవరిలో ఎనసీడీ ఇంటింటి సర్వేలో రోగులను గుర్తించారు.

నేడు నర్సులకు అవగాహన సదస్సు - డా.పి. శ్రీనివాసులు, ప్రొఫెసర్ అండ్ హెచవోడీ, ఎండోక్రైనాలజీ విభాగం, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి

వరల్డ్ డయాబెటిక్ డేను పురస్కరించుకుని కర్నూలు జీజీహెచ ఎండోక్రైనాలజీ విభాగం హెడ్ నర్సులు, స్టాఫ్



నర్సులకు అవగాహన సదస్సును గురువారం ఉదయం ఓల్డ్ సీఎల్‌జీలో ఏర్పాటు చేశాం. రోగికి చికిత్స అందించడంలో వైద్యుల తర్వాత ఆ స్థానం నర్సులదే. అందుకే షుగర్ రోగులకు ఇన్సులిన ఎంత మోతాదులో ఇవ్వాలి.. మందులు ఎలా ఇవ్వాలి.. అనే చికిత్స విధానాలను వివరించనున్నాం.

ఫ చివరి దశలో వస్తున్నారు - డా. మీనుగ శ్రీనివాసులు, అసిస్టెంట్ ప్రొఫెసర్, జనరల్ మెడిసిన, కర్నూలు జీజీహెచ:

చాలా మంది షుగర్ వ్యాధితో కిడ్నీలు డ్యామేజ్ అయ్యాక, నరాల బలహీనత, పక్షవాతం, గుండె జబ్బులకు గురయ్యాక వస్తుంటారు. మధుమేహం ఉన్న వారు ప్రతి నెల పరీక్షలు చేయించుకోవాలి. శరీరంలోని షుగర్ స్థాయిలను అదుపులో ఉంచుకోవాలి.ఫ షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలి - డా.బి. భరత, ఎండోక్రైనాలజిస్టు, కర్నూలు

శరీరంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవాలంటే వైద్యుల పర్యవేక్షణలో మందులు సక్రమంగా వాడాలి. కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్యులను సంప్రదించాలి. చాలా మంది ఒకసారి పరీక్షలు చేయించుకుని ఏళ్ల తరబడి అవే మందులు వాడుతుంటారు. అలా చేస్తే వ్యాధి అదుపులో ఉండదు.

## రేషన్ మాఫియా అక్రమార్కులకు మంత్రి నాదెండ్ల వార్నింగ్

ఏపీ పౌరసరఫరాలు, ఆహారం, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ మాఫియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం సబ్సిడీపై రేషన్ బియ్యం అందిస్తుంటే... కొంతమంది రేషన్ మాఫియాగా ఏర్పడి అక్రమంగా రేషన్ బియ్యం తరలించడం దారుణం అని అన్నారు.

శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ, బియ్యం అక్రమ రవాణాపై కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 1,010 కేసులు నమోదు చేయడంతో పాటు 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం అక్రమార్కుల అరెస్టులు తప్పవని హెచ్చరించారు. రేషన్ లో అవినీతికి పాల్పడిన వారు తమ నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లులపై తనిఖీలు జరుగుతున్నాయని, ఇప్పటికే కృష్ణా, గోదావరి, గుంటూరు, పల్నాడు జిల్లాలో స్వయంగా తానే తనిఖీలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

కాకినాడలో 13 రైస్ మిల్లులపై గతంలో తనిఖీలు నిర్వహించి క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు నాదెండ్ల పేర్కొన్నారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేయకుండా అడ్డుకునేందుకు చెక్‌పోస్ట్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

సంస్కరణల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులు కలిసి ఎన్‌ఓసీ సర్టిఫికెట్ ఉంటేనే పోర్ట్ అధికారులు బియ్యం ఎగుమతికి అనుమతించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం కిలో 43 రూపాయల 40 పైసలకు కొనుగోలు చేసి పేద ప్రజలకు అందిస్తున్న బియ్యాన్ని కొందరు అక్రమ రవాణా చేయకుండా ప్రజలు కూడా అడ్డుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.

పీడీఎస్ రైస్ అక్రమ మళ్లింపులో కొంతమంది ఎండీయూ




ఆపరేటర్ల ప్రమేయం ఉందని స్పష్టం చేశారు. అందులో భాగంగా కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎనిమిది మంది ఎండీయూ ఆపరేటర్లకు జరిమానా విధించడంతో పాటు ఒక ఎండీయూ ఆపరేటర్‌ను తొలగించడం జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ శాసనమండలిలో వివరించారు.

## రేపు మహానంది క్షేత్రంలో జ్వాలాతోరణం,కోటీ దీపోత్సవం వేడుకలు





మహానంది నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్

కార్తీక పౌర్ణమి రోజున మహానంది క్షేత్రంలో కార్తీక పౌర్ణమి రోజున

ఈనెల15,వ తేదీ శుక్రవారం సాయంత్రం 6-30 గంటలకు

జ్వాలాతోరణం,కోటీ దీపోత్సవం వేడుకలు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ఆయన మాట్లాడుతూ జ్వాలా తోరణ దర్శనం సంవత్సరంలో ఒక్కరోజు(కార్తీక పౌర్ణమి రోజు) మాత్రమే చూడగలిగిన కార్యక్రమం అని,ఈ దర్శనం వలన అపమృత్యు,అకాల మృత్యు దోషాలు తొలగిపోయి అనేక విధములైన ప్రమాదముల నుండి రక్షిస్తుందన్నారు.కోటి దీపోత్సవంలో భక్తులందరు పాల్గొని కోటి దీప కాంతులతో మీరు సైతం ఓ జ్యోతిని వెలిగించి సశాస్త్రీయంగా దీపపూజ చేసి తరించగలరని తెలిపారు.

## కూరగాయలు, పళ్ళు, పూల వ్యాపారస్తులు తప్ప మరెవ్వరూ గుత్తేదారునికి రుసుము చెల్లించొద్దు

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలో కూరగాయలు, పళ్ళు, పూల వ్యాపారస్తులు తప్ప మరెవ్వరూ ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ గుత్తేదారునికి ఎటువంటి రుసుము చెల్లించ వద్దని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పలు వ్యాపారస్తుల వద్ద ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ గుత్తేదారుడు రుసుము వసూలు చేస్తున్నట్లు పిర్యాదు అందాయని తెలిపారు. ఈ మేరకు నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారం చేస్తున్నటువంటి కూరగాయలు, పళ్ళు మరియు పూల వ్యాపారస్తులు తప్ప మిగిలిన చిరు వ్యాపారులు ఎవ్వరు కూడా ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్టు గుత్తేదారునికి ఏ విధమైన రుసుములు చెల్లించలసిన అవసరం లేదని నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. అలా ఎవరైనా వసూళ్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వ్యక్తిగత అర్జీల సమర్పణ

### -గ్రామ సచివాలయాల వద్ద ఆందోళన



**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 .పల్లె వెలుగు న్యూస్** ఈనెల 18వ తారీఖున పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి. ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్ కోశాధికారి సురేష్ సిపిఐ శాఖా కార్యదర్శులు యం హబీబ్ బిగ్ డప్పు ఖలీల్ చాంద్ భాష తెలిపారు.అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హాయంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంటు పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్లస్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగింది ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగింది. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదు. ఆ ప్రభుత్వం ఇచ్చిన ఆ స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదు అందుకని ఇప్పుడు వచ్చిన టిడిపి ప్రభుత్వం పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలి రోడ్లు విద్యుత్తు తాగునీరు డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలి అదేవిధంగా గత ప్రభుత్వం హౌసింగ్ రుణం లక్ష్యా 80 వేల రూపాయల చొప్పున ప్రకటించడం జరిగింది కానీ అది ఏమాత్రం ఇంటి నిర్మాణానికి సరిపోదు బిల్డింగ్ కు సంబంధించి ముడి సరుకులు విపరీతంగా పెరగడం వల్ల ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించాలి. అంతేకాదు ఇల్లు లేని నిరుపేదలు సొంతంగా అర్జీలు తీసుకొని వ్యక్తిగతంగా పార్టీ నాయకులతో అర్జీలు ఇవ్వాలని అన్నారు ఈ సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 18వ తారీకు అన్ని సచివాలయాల దగ్గర ఇల్లు లేని నిరుపేదలతో వ్యక్తిగత అర్జీలను ఇప్పించడం జరుగుతుందని అన్నారు.

## మినుము పంటలలో పల్లాకు తెగులు నివారణ చర్యలు




**కొత్తపల్లి :నవంబర్ 13పల్లె వెలుగు న్యూస్** మండలంలోని గోకవరం మరియు ఎదురుపాడు గ్రామాలలో బుధవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయధికారి కె మహేష్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించి మినుము పంటలను సందర్శించడం జరిగింది. మినుము పంటలో పల్లాకు తెగులు నివారణ చర్యలు వివరించడం జరిగింది.ఈ తెగులు తెల్ల దోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది.పొలంలో అక్కడక్కడ తెగుళ్లు ఆశించిన మొక్కలను పీకేయుట మరియు తెల్ల దోమ నివారణకు జిగురు పూసిన పసుపు అట్టలు/పల్లెములు పొలంలో 20 నుంచి 25 వరకు అక్కడక్కడ ఉంచుకొని , లింగాకర్శక బుట్టలు ఎకరాకు 8 నుంచి 12 అక్కడక్కడ ఉంచి తెగులు, దోమ ఉధృతిని అరికట్టవచ్చు విత్తిన 15 నుంచి 20 రోజులలో వేపా నూనె 5ఎంఎల్ ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేసుకొని అరికట్టవచ్చు.తెల్ల దోమ నివారణకు ఎసిఫేట్ లేదా అసిటమా ప్రైడ్ మందులను మార్చి మార్చి పిచికారి చేసుకొని అరికట్టవచ్చు.శనగ సాగు చేసే రైతులందరూ ట్రైకోడర్మవిరిడి తో విత్తన శుద్ధి తప్పకుండా చేయాలని, తద్వారా వేరు కుళ్ళు తెగుళ్లను నివారించవచ్చు అని, అలాగే పొలము చుట్టూ 4 వరుసల జొన్న లేదా సజ్జ వంటి ఎర పంటలు వేసుకోవాలి అని సూచించడం జరిగింది.రైతులు రబీ సీజన్లో సాగు చేసిన పలు పంటల యెక్క పంటల బీమా ప్రీమియం డిసెంబర్ 15 వ తేదీ లోపల చెల్లించుకోవలేనని, డ్రిప్ ,లింకు పైపులు,స్ప్రింక్లర్స్ సబ్సిడీ ద్వారా అందించబడుతున్నవి అని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో , సెరికల్చర్ లింగమూర్తి ఎ ఎస్ఓ, ఆయా గ్రామాల రైతు సేవా కేంద్ర సిబ్బంది .ఇమ్రాన్ , షఫీ మరియు రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.



## గృహ నిర్మాణాలపై సమీక్ష చేసిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్**

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో అర్హులైన పేదల కోసం నిర్మిస్తున్న గృహాల పురోగతిపై కమిషనర్ ఎన్.మౌర్య గృహ నిర్మాణ, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న గృహ నిర్మాణ, నగరపాలక సంస్థ అధికారులు ఆరు లేఔట్లలో నిర్మాణంలో ఉన్న గృహాల పురోగతిని కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో అర్హులైన పేదలకు ఇచ్చిన ఇండ్ల నిర్మాణలో పెండింగ్ ఉన్న వాటి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. లే ఔట్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆమరయ్య, గృహ నిర్మాణ శాఖ డి.ఈ.లు శ్రీనివాస రావు, మోహన్, ఏ.ఈ.లు, హౌసింగ్ స్పెషలిస్ట్ కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.లి







## మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### -ఫార్మసిస్ట్ పై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలు
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 .పల్లె వెలుగు న్యూస్** ):పాణ్యం మండలంలోని మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ప్రసవాల వివరాలను మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టికతో పాటు ప్రసవాల రిజిస్టరు, మందుల స్టాక్ వివరాలు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించి ఆసుపత్రి పనితీరు సక్రమంగా లేదని పనితీరు మెరుగుపరచుకొని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఔషధ స్టాక్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ కాలం చెల్లిన మందులు ఏమైనా ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఫార్మసిస్ట్ పనితీరు సక్రమంగా లేకపోవడంతో క్రమశిక్షణా చర్యలు గైకొనాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను తొలగించి పారిశుద్ధ చర్యలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బిపి, షుగర్ పరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నిస్తూ కలెక్టర్ స్వయంగా వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించుకున్నారు. ఈ ఔషధ , హెల్త్ కార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య కేంద్రాధికారి డా. సునీత, ఇతర వైద్య సిబ్బంది ఆసుపత్రిలో ఉన్నారు.





## విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలి







### -ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఆకస్మిక తనిఖీ
### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 .పల్లె వెలుగు న్యూస్** ):పాణ్యం మండలం మద్దూరు గ్రామంలోని మండల పరషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ప్రాథమిక ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని గ్రామంలో ఇంటింటికి తిరిగి బడిఈడు పిల్లలను గుర్తించి నమోదు చేయించాలని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులు, టీచర్లను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలిస్తూ కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల మైదానం, తరగతి గదులు, చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మనబడి మన భవిష్యత్తు కింద చేపట్టిన పాఠశాల భవన నిర్మాణాల పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలకు హాజరైన విద్యార్థుల సంఖ్య, పాఠ్య పుస్తకాలు, మరుగుదొడ్ల నిర్వహణ, త్రాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.

## దూదేకుల కు నామినేటెడ్ పోస్టులలో తగిన న్యాయం కల్పించాలి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 . (నంది పత్రిక పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణంలోని దూదేకుల సంఘం కార్యాలయంలో స్థానిక దూదేకుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు షేక్షావలి, ఆదాము సాహెబ్ ఆధ్వర్యంలో దూదేకుల వారికి స్థానిక సంస్థలలో న్యాయం చేయాలని కోరుతూ ఏర్పాటు! చేశారు.డాక్టర్ బాబన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి దూదేకుల వారు పార్టీకి వెన్నంటి ఉన్నారని, ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత స్థానిక సంస్థలలో ఎంతో మంది దూదేకుల వారు సర్పంచులుగా, మున్సిపల్ చైర్మన్ గా, వార్డు మెంబర్స్ గా ఎన్నికై పార్టీకి విధేయులుగా ఇప్పటివరకు ఉన్నారని, ఈరోజు రెండు విడతలుగా కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులు ప్రకటించినప్పటికీ అందులో దూదేకుల వారికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయమని రాష్ట్ర దూదేకుల వారందరి తరపున ఆవేదనతో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి గౌరవ మైనార్టీ మంత్రి దృష్టికి తమ బాధను తెలియజేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ తెలిపారు.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు మిద్దె చిన్న ఉసేని, దేవనగర్ దస్తగిరి, మాజీ ఎంపీటీసీ గోస్పాడు హుస్సేన్ , దూదేకుల సంఘం జిల్లా ట్రెజరర్ హుస్సేనప్ప, యూత్ అధ్యక్షుడు పరుపుల దస్తగిరి, 42 వార్డు హుస్సేన్, అడ్వకేట్ బాబు ,సోమశేఖర్,గడివేముల సంఘం అధ్యక్షుడు జమాల్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి జమాల్ తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా డాక్టర్ బాబన్ మాట్లాడుతూ 2019 కి ముందు తెలుగుదేశం ప్రభుత్వంలో ఫెడరేషన్ ఎన్నికలకు ఆరు నెలలు ముందు ఏర్పాటు చేశారని, అలాగే వైసిపి ప్రభుత్వంలో దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారు కానీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండా నిర్వీర్యం చేశారని అలాంటి తప్పిదాలు జరగకుండా దూదేకుల వారికి ప్రత్యేకంగా 100 కోట్లు కేటాయించి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టో లో కూడా పొందుపరిచిందని అంతేకాకుండా గత నెల రోజుల క్రితం గౌరవ ముఖ్యమంత్రి తో గౌరవ మైనార్టీ మంత్రి కూడా ఇదే విషయాన్ని ధృవీకరించారని అయితే ఇప్పటికి కూడా దాని అభివృద్ధి గురించి దాని ఏర్పాటు గురించి ఎలాంటి చర్చ లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా దూదికుల వారు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.అన్ని కులాలకు కార్పొరేషన్లు ఇచ్చి దూదేకుల వారికి ఇప్పటివరకు ప్రకటించకపోవడంతో రాష్ట్రంలో ఉండే దాదాపు 20 లక్షలకు పైగా ఉండే దూదేకుల వారు ఆవేదనకు గురయ్యారని ముస్లిం మైనార్టీలలో దాదాపు సగం జనాభా ఉన్న దూదేకుల వారికి మైనార్టీ నామినేటెడ్ పోస్టుల్లో కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.మాజీ కౌన్సిలర్లు మిద్దె చిన్న హుసేని, దేవ నగర్ దస్తగిరి గార్లు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు మాత్రమే కాకుండా, జిల్లా స్థాయిలో, ప్రతి నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీకి తీవ్ర కృషి చేసిన దుదేకుల వారందరిని గుర్తించి తగిన ప్రాధాన్యత కల్పించాలని మా నాయకుడు స్థానిక మంత్రి ఫరూక్ గారికి, అలాగే మా అభిమాన గౌరవ ముఖ్యమంత్రి కి విన్నవించుకుంటున్నామని,

గౌరవ మంత్రివర్యులు మా రాష్ట్ర సంఘ పెద్దలతో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి దూదేకుల సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాము అని తెలిపారు.మాజీ ఎంపీటీసీ గోస్పాడు హుస్సేన్, నంద్యాల దూదేకుల సంఘం అధ్యక్షుడు షేక్షావలి, నంద్యాల జిల్లా కోశాధికారి హుస్సేనప్ప,పట్టణ కోశాధికారి సోమా శేఖర్ మాట్లాడుతూ గతంలో బద్వేల్లో దూదేకుల కుల అమ్మాయికి జరిగిన నష్టాన్ని గౌరవ మంత్రివర్యులు దృష్టికి తీసుకురాగా తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేశారని ఆ కుటుంబానికి ఆర్థిక సహకారం, కేసులు త్వరగా ముగించేలా చర్యలు తీసుకోవాలని కూడా మంత్రి ఫారూఖ్ సంబంధిత మంత్రి గారికి తెలియజేశారని అన్ని విషయాలలో మంత్రి మాకు సహకరిస్తున్నారని ఈ విషయంలో కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# సూపర్ సిక్స్ పేరుతో సూపర్ చీటింగ్

## రైతులు,మహిళలు,యువతను దగా చేసిన చంద్రబాబు

## నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి చింతలయ్య

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 .పల్లె వెలుగు న్యూస్ )**:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై నంద్యాల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు దాసరి చింతలయ్య స్పందించారు. ఇది కోతల బడ్జెట్ అని అభివర్ణించారు. బడ్జెట్‌లో అంకెల గారడీ తప్పితే ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బడ్జెట్ సందర్భంగా ప్రజలకు 'సూపర్ మోసం' చేసిందన్నారు. మేనిఫెస్టోలో ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయంగా ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి.. బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేశారని విమర్శించారు. వాస్తవానికి రూ.10 వేల కోట్లకు పైగా నిధులు అవసరం అవుతుంటే రూ.4500 కోట్లు మాత్రమే కేటాయింపులు చేసి రైతాంగాన్ని మోసం చేశారని తెలిపారు. ఇక ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిగా ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో నిరుద్యోగులకు పంగనామాలు పెట్టారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి పథకం కింద 19 ఏళ్ల నుంచి 59 ఏళ్లు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ బడ్జెట్‌లో ఈ పథకం ఆచూకీ కనిపించలేదన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో బడికి వెళ్లే ప్రతి పిల్లాడికి రూ.15 వేలు ఇస్తామన్నారని, కానీ బడ్జెట్‌లో తల్లికి వందనం పథకానికి కేవలం రూ.2491 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. వాస్తవానికి తల్లికి వందనం పథకానికి రూ.10 వేల కోట్లకు పైగా నిధులు అవసరం అవుతాయన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్న హామీ కూడా అటకెక్కిందని, కేవలం బడ్జెట్‌లో ప్రకటనకు మాత్రమే పరిమితం అయ్యారన్నారు. వైఎస్ జగన్ హయాంలో అన్ని రంగాలకు ప్రోత్సహం అందితే.. ఈ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మోసం జరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది బడ్జెట్ పత్రం కాదని, చంద్రబాబు ప్రశంసా పత్రమని తెలిపారు. ఆత్మస్తుతి.. పరనిందలా బడ్జెట్ ప్రసంగాలు సాగాయని పేర్కొన్నారు. చంద్రబాబును కీర్తించడం, గత ప్రభుత్వాన్ని విమర్శించడంపైనే దృష్టిపెట్టారని.. ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ



లేదన్నారు. అనంతపురము జిల్లా అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి. హెచ్ ఎల్ సి ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలి పీఏబీఆర్ కుడి కాల్వ ద్వారా 49 చెరువులు నింపి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలి. హంద్రీనీవా సుజల స్రవంతి పథకం మూడు లక్షల 45 వేల ఎకరాలు, రాయలసీమ జిల్లాలకు జీవనాడి అయినటువంటి కాలువను రెండింతలు వెడల్పు చేసి 6 వేల క్యూసెక్కులకు పెంచాలి. హంద్రీనీవా నుండి ,హెచ్ ఎల్ సి కి నీరు మళ్లించి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలి. ధన్యవాదములు టౌన్ అధ్యక్షులు దాసరి చింతలయ ప్రసాద్, సలాం నర్సింలు రవి శ్రీను మొదలగు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణ,నేర నివారనే లక్ష్యం



-విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోస్మెంట్ పై ప్రత్యక దృష్టి

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ నేరానివారనే లక్షంగా విజిబుల్ పోలిసింగ్,ఎన్ఫోస్మెంట్ పనులు జరగాలని ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలో అన్నీ పోలీసు స్టేషన్ పరిదులలో ప్రతి రోజు పోలీసు అదికారులు సదరు కార్యక్రమాలను నిర్వహించడం జరిగుతుంది .ఈ కార్యక్రమంలో భాగంగా నిన్నటి రోజు మట్కా,జూదము,అక్రమ మద్యం, డ్రంకన్ %ద% డ్రైవ్,రోడ్డు



ప్రమాదాల నివారణకు మోటార్ విహికల్ ఆక్ట్ ను కట్టుదిట్టంగా అమలు చెయ్యడంతో పాటు విస్రుత తనిఖీలు నిర్వహించడం జరిగింది చేశారు.ఇందులో భాగంగా జిల్లాలో పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా మొత్తం 35 కేసులు నమోదు చేసి 14 వాహనాలు సీజ్ చెయ్యడం జరిగింది. ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా 120 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లాలో మోటార్ వెహికల్ చట్టం అమలుచేస్తు 663 కేసులు నమోదు చేసి 2,57,945/- రూపాయలను జరిమాన విదించడం జరిగింది.డోన్ సబ్ డివిజన్ పరిదిలో పేకాట ఆడుచున్న వారిపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతో పాటు 07 మందిని అరెస్ట్ చేసి 9,100/- రూపాయలను స్వాదినం చేసుకోవడం జరిగింది.జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ పనులలో భాగంగా జిల్లా పోలీసు అదికారులు నాటు సారా స్థావరాలపై మరియు విక్రయదారులపై దాడి చేసి కేసులు నమోదు చెయ్యడంతోపాటు 19 (180 ఎం ఎల్) బాటిళ్లను స్వాదినం చేసుకోవడంతో పాటు ఇద్దరినీ మందిని అరెస్ట్ చెయ్యడం జరిగింది.అంతేకాక వివిద పోలీసు స్టేషన్ ల పరిదులలో ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి మరియు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 కు ఫోన్ చేసి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని ,సైబర్ నేరగాళ్ళ వలలో పడిన వారు 1930 కు ఫోన్ చేసి సహాయం పొందాలని మరియు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు ఫ్యాక్షన్ గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొల్పుటకు పోలీసు అదికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది.ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రత భావాన్ని ప్రజల్లో పెంపోదించేందుకు కృషి చేయ్యుటకు రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు ,గొడవలు జరగకుండా



అనుమానిత వ్యక్తులను ప్రశ్నించి వారి యొక్క వేలిముద్రలు సేకరించడంతో పాటు,కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చర్యలు తీసుకునే చర్యలలో భాగంగా మరియు రాత్రి వేళల్లో తిరిగే అనుమానస్పద వ్యక్తులను విచారిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, స్టేషన్ పరిదిలోని నేరచరిత్ర గలవారిపై నిఘా ఉంచుతు రాత్రి పహారాలను పటిష్టం చెయ్యడం జరిగింది.



# రాత్రిపూట చెత్తకుప్పల తొలగింపు నిరంతరాయంగా చేపట్టాలి.

## కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని రాత్రి పూట చెత్త కుప్పల తొలగింపు, చెత్త సేకరణ నిరంతరాయంగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలో రాత్రి పూట చెత్త సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వాణిజ్య సముదాయాలు, హెూటల్స్, జన సమ్మర్దం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాత్రిపూట చెత్త కుప్పల (జి.వి.పి.) తొలగింపు, సేకరణ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా చేపట్టామని అన్నారు. ప్రస్తుతం పగటి పూట రెండు షిఫ్టుల్లో పారిశుద్ధ్య పనులు చేస్తున్నారని అన్నారు. రాత్రి సమయంలో హెూటల్స్, వాణిజ్య సముదాయాలు, జన సమ్మర్దం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చెత్త వేస్తున్నట్లు గుర్తించామని అన్నారు. వీటిని శుభ్రం చేయడానికి రాత్రి 9 నుండి ఉదయం 4గంటల వరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఇందుకోసం 20 మంది పారిశుద్ధ్య కార్మికులు, ఆరు మంది డ్రైవర్లు ఆరు వాహనాలు, ఆరు ట్రాక్టర్ల తో చెత్త కుప్పల తొలగింపు , చెత్త సేకరణ పనులు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాత్రిపూట ప్రధాన వీధుల్లో స్వీపింగ్ పనులు చేపడతామని అన్నారు. హెూటల్స్, రెస్టారెంట్ల వారు, ప్రజలు చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా తమ సిబ్బందికి ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ అన్నారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ నరసింహ ఆచారి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

# 8 మోటార్ సైకిళ్లు స్వాధీనం

## - ఆళ్లగడ్డ డీఎస్పి రవికుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ పట్టణ మరియు పలు ప్రాంతాలలో జరిగిన వివిధ బైక్ దొంగతనాల కేసులో నిందితుడు శెట్టి లక్ష్మీ కుమార్ అనే వ్యక్తిని అరెస్టు చేసి 7,77,000/- విలువ చేసే ఎనిమిది మోటార్ సైకిల్ ళ్ల ను స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డిఎస్పి రవికుమార్ తెలిపారు. ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ పలు మోటార్ సైకిల్ ళ్ల చోరీ కేసులలో లక్ష్మీ కుమార్ నిందితుడు అన్నారు. ముద్దాయిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు పంపుతున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ కేసులో చక్కని ప్రతిభ చూపి నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు. ప్రజలు తమ మోటార్ సైకిల్ ను పార్కింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, డైనమిక్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రవికుమార్ సూచించారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ టౌన్ సిఐ చిరంజీవి, టౌన్ ఎస్ఐ షేక్ నగీనా, మరియు పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది



# ఘనంగా శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 416వ జన్మదిన వేడుకలుల



**ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ విశ్వరూప నగర్ శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయం నందు వెలసిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయం నందు స్వామి వారు ఈ భూమి మీద అవతరించిన పవిత్ర సుధీనం 416 వ పుట్టినరోజు వేడుకలను శ్రీ శ్రీ శ్రీ కాళికామాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్ర చారి మహిళా కమిటీ అధ్యక్షురాలు దురగడ్డ అనురాధ ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు విల్లనూరు సత్యమయ్య ఆచారి ఉదయం స్వామివారికి అభిషేకము అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రవీంద్ర చారి దంపతుల చేత పూజలు నిర్వహించారు భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ



సభ్యులు మహిళా కమిటీ సభ్యులు యువజన సంఘం సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ప్రసన వేదన నుండి ప్రభుత్వ ఆసుపత్రికి ఉపశమనం కల్పించండి






## -సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ

## -జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్

**నందికొట్కూరు. నవంబర్ 13 . పల్లె వెలుగు న్యూస్ )**:నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి పోవాలంటే పేసెంట్లు ప్రసన నొప్పులు పడుతున్నట్లు ఉందని ఆస్పత్రికి వచ్చే పేసెంట్ సరైన రహదారి లేక బాలింతలు వృద్దులు పేసెంట్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు.అనంతరం ఆయన అక్కడికి విచ్చేసి పరిస్థితులను చూసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రులలో అన్ని సౌకర్యాలు కల్పించామని భూరెలు ఉదేలా ప్రచారాలు చేస్తున్న ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్స్ మాత్రం డ్యూటీకి సరైన సమయపాలనలో రావాలన్నా నిబంధనలను తుంగలో తొక్కిఇష్టం వచ్చినట్లు సమయపాలన లేకుండా పోవడంతో అక్కడికి వచ్చిన పేసెంట్లు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు ఇకపోతే మందులు మాత్రలు కూడా సరిగా అందుబాటులో లేక అన్నిటికి ఒకేబిల్లా ఒకమాత్ర అని సర్దు తున్నారని వారు ఆరోపించారు రక్తపరిక్షల మాటకొస్తే అంతంతా మాత్రాంఘానే అధ్వానంఘా ఉన్నాయన్నారు.

ప్రజలు ఎన్నో అవస్థలు పడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తే అక్కడ సరైన వైద్యం అందక భయపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ కు పోయి జోబులు గుల్లజేసుకుంటున్నారని వారు ఆరోపించారు ఇకనైనా జిల్లా డిఎంహెచ్ఓ స్పందించి ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లి ప్రభుత్వ హాస్పిటళ్లు పడుతున్న ప్రసన వేదనకు ఉపశమనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఇందులో ఐసా జిల్లా నాయకుడు రంగా తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అక్షరాస్యత అభివృద్ధికి మూలం

## -ఎంపీడీవో



**పాములపాడు నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** :మండల కేంద్రమైన పాములపాడు లో గలస్థానిక స్త్రీశక్తి భవనం నందు బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన ఉల్లాస్ కార్యక్రమం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మహిళల చదువు దేశానికే మూలం అని మండలంలో అన్ని గ్రామాలలో ఉన్న ఎంపిక చేయబడిన నిరక్షరాస్యులైన మహిళలు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకుని అక్షర జ్ఞానం పెంపొందించుకోవాలని వారు తెలిపారు. ఎంఈఓ బాలాజీ నాయక్ చదువుకు సంబంధించి ఏ విషయం అయినా సరే మా డిపార్ట్మెంట్ ను అడగవచ్చని తెలపడం జరిగింది. అదేవిధంగా అడల్ట్ ఎడ్యుకేషన్ కు సంబంధించి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలోని నిరక్షరాస్యులను ఎవరినైతే గుర్తించారో వారికి వాలంటీర్స్ చదువు నేర్పించి చదువు అనే అక్షర దీపం వెలిగించాలని తెలియజేశారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీడీఓ ఎంఈఓ శ్రీను ఏపీఎం సీసీలు వాలంటీర్స్ పాల్గొన్నారు

# మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సాయిశ్వరుని హత్య కేసు కొట్టివేత

**=బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ,బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిల తోపాటు మరో 9 మంది ని నిర్దోషులుగా ప్రకటించిన న్యాయస్థానం**

**=బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సిద్ధార్థ రెడ్డిలను నిర్దోషులుగా ప్రకటించడంతో అభిమాను లో సంబరాలు.**

**జూపాడుబంగ్లా నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా నందికొట్కూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సాయి ఈశ్వర్ హత్య కేసును బుధవారం విజయవాడలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టు కొట్టివేసింది. వివరాలు ఇలా ఉన్నాయి నందికొట్కూరు నియోజకవర్గం లోని ముచ్చుమర్రి గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తెలుగు సాయిశ్వరుడును 2014 మార్చ్ నెలలో ఉమ్మడి జిల్లా కేంద్రమైన కర్నూల్ లో అప్పట్లో హత్య కావింపబడ్డాడు. అప్పట్లో కర్నూల్ 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ హత్యకేసు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిల తో పాటు మరో తొమ్మిది మందినీ నిందితులుగా చేరుస్తూ కేసు నమోదు అయింది. జిల్లా కోర్టులో కేసు విచారణ కొనసాగుతుండగా హతుడు సాయిశ్వరుని కుమార్తె తమకు ఈ కోర్టులో న్యాయం జరగదని కేసును ప్రజాప్రతినిధుల కోర్టుకు మార్చాలని కోరడంతో విజయవాడలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు కేసును బదిలీ చేయడం జరిగింది. ఆ కోర్టులో 12 ఏళ్ళ గా విచారణ కొనసాగిన అనంతరం బుధవారం హత్య కేసులో సాక్షాదారాలు నిరూపించకపోవడంతో కేసును కొట్టివేస్తూ నిందితులను అందరిని దోషులుగా ప్రకటిస్తూ పాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి నిందితులపై మోపిన హత్యా నేరా ఆరోపణ కొట్టి వేయడమైనది అని తీర్పునిచ్చారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు హత్య కేసును కొట్టివేయడంతో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ,బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ల అనుచరులు అభిమానులు హర్షాతిరేఖాలతో మునిగిపోయారు . ఈ సందర్భంగా బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయస్థానం తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. సుమారుగా 12 సంవత్సరాలు గా ఎన్నో వ్యయ ప్రయాసలకు గురై ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు తిరిగామన్నారు. నేటి తీర్పుతో న్యాయం గెలిచిందని అన్నారు.తమ నేతపై నమోదైన కేసులో నిర్దోషుగా కోర్టు తీర్పు ఇవ్వడంతో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పల్లె శివానందరెడ్డి, చిన్న, రంగస్వామి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మద్దిలేటీ స్వామి ఆలయంలో తిరు కళ్యాణ మహోత్సవం



**బేతంచెర్ల నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** కార్తీక శుద్ధ ద్వాదశి ఈ నాడుక్షీరాబి ధ్వాదశి ఈయొక్క ధ్వాదశిని పురస్కరించుకొని,బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైనటువంటి ఘణ వద్దులేటి నరసింహ స్వామి దేవస్థానం నందు,తిరు కళ్యాణ మహోత్సవము గుర్రం ఈశ్వరయ్య మరియు అన్నపూర్ణమ్మ దంపతులు లోక కళ్యానార్థము లీలా కళ్యాణ మహోత్సవమును చేయించడం జరిగినది. ఇందులో భక్తులందరూ పాల్గొని, శ్రీ స్వామి అమ్మవార్ల తిరు కల్యాణ మహోత్సవాన్ని తిలకించుకొని,తీర్థప్రసాదాలు స్వీకరించి వెళ్ళటం జరిగిందని ఉప కమిషనర్ శ్రీ మద్ధిలేటీ స్వామి దేవాలయ కార్య నిర్వహణ అధికారి ఎం రామాంజనేయులు బుధవారం తెలిపారు.





# ఘనంగా తులసి దామోదరుల కళ్యాణం

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 . పల్లె వెలుగు న్యూస్** క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తీక మాస సందర్భంగా నంద్యాల సంజీవ్ నగర్ రామాలయంలో బుధవారం ద్వాదశి తిధినాడు అనగా చిలక ద్వాదశి రోజున తులసి దామోదరుల కళ్యాణం ఎంతో ఘనంగా ఎంతోమంది భక్తుల సమక్షంలో శ్రీ భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో, సుధీంద్ర ఆచార్యులు వారి అర్చకత్వంలో ఈ కళ్యాణం ఎంతో ఘనంగా నిర్వహించడం అయినది.శ్రీ భగవత్ సేవా సమాజ్ వారు వచ్చిన భక్తులు అందరికీ తీర్థ ప్రసాద ములు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సూరయ్య , కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# లక్ష్మాపురంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానుల సంబరాలు.



**నందికొట్కూరు / లక్ష్మాపురం నవంబర్ 13(పల్లె వెలుగు న్యూస్** వైసీపీ నేత మాజీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పై సాయిఈశ్వరుడు హత్య కేసు నమోదైన కేసులో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిని నిర్దోషిగా విజయవాడ ప్రజాప్రతినిధుల ఫాస్ట్ ట్రాక్ కోర్టు తీర్పు వెలబడడంతో పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామంలో వైసిపి నాయకులు షేక్ ఉస్మాన్ భాష ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు వైసిపి కార్యకర్తలు బాణాసంచా పేలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు షేక్ ఉస్మాన్ భాష మాట్లాడుతూ తమ నేతపై నమోదైన అక్రమ కేసులో నిర్దోషిగా న్యాయమూర్తి తీర్పు ఇవ్వడం సంతోషకరంగా ఉందని ఇది ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు శేషి గౌడ్,మాజీ సింగల్ విండో డైరెక్టర్ మండ్ల శ్రీకాంత్, జములయ్య, రాజముని,మబ్లాల్, ముజిబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# వయోజన విద్యా వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం



**కొత్తపల్లి: నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు బుధవారం ఏపీఎం పుల్లయ్య అధ్యక్షతన ఉల్లాస్ వయోజన విద్యా వలంటీర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం, ఆచారాలు, సంప్రదాయాలు, ఆరోగ్యం, పరిశుభ్రత, ఎన్నికలు, పిల్లల పెంపకం, చట్టాలు, వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా డిజిటల్ అక్షరాస్యత వయోజనలకు నాలుగు నెలల్లో నేర్పించాలని సూచించారు. వయోజన విద్యా వలంటీర్లు స్వచ్ఛందంగా చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెలుగు సీసీలు, వయోజన విద్యా వలంటీర్లు పాల్గొన్నారు.




# బనగానపల్లెలో వైభవంగా బ్రహ్మంగారి జయంత్యోత్సవాలు..

## వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జయంతి ఉత్సవాలు..

## నేలమఠంలో కనులపండువుగా స్వామివారి కల్యాణోత్సవం...



కాలజ్ఞాన తత్వవేత్త విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 416వ జయంతి ఉత్సవాలు బనగానపల్లె పట్టణంలోని శ్రీ బ్రహ్మంగారి ప్రథమ పీఠం నేలమఠంలో, బ్రహ్మంగారి విరచిత కాలజ్ఞాన ప్రతులున్న శ్రీ గరిమిరెడ్డి అచ్చమాంబ దేవస్థానంలో, కాలజ్ఞానం రాసిన గవులున్న రవ్వలకొండ క్షేత్రంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మంగారి ఆలయాల్లో ఉదయంనుంచే స్వామివారికి ద్వారాపూజ, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, జన్మదిన విశేష పూజలు చేశారు. సాయంత్రం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు.

**నేలమఠంలో కనులపండువుగా స్వామివారి కల్యాణోత్సవం**

బ్రహ్మంగారి 416 వ జయంతి సందర్భంగా నంద్యాల రహదారిలోని జుర్రేరు వద్దున ఉన్న శ్రీ బ్రహ్మం గారి ప్రథమపీఠం నేలమఠంలో ఆలయ అనువంశిక అర్చకుడు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబాసమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కల్యాణోత్సవం కనుల పండువుగా జరిగింది. ఈ కల్యాణోత్సవం తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రాత్రి అలయప్రాంగణంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు.





# కాళికమ్మ చంద్రశేఖర స్వామి ఆలయం పూజలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 .పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పట్టణం లోని శ్రీ కాళికమ్మ చంద్రశేఖర స్వామి వారి ఆలయం లో బుధవారం కార్తీకమాసం సందర్భముగా శ్రీ చంద్రసేకర స్వామి వారికి వెకోజమున సుగంధ పంచామృత అభిషేకం మరియూ దివ్యమైన అలంకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మమ్మ , ప్రసాద్ జ్ఞాపకార్థం అన్నదానం




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల స్థానిక ఒకటో వార్డు కౌన్సిలర్ నాగార్జున తల్లిదండ్రులు లక్ష్మమ్మ , ప్రసాద్ వారి జ్ఞాపకార్థం 17వ వర్ధంతి సందర్భంగా నంద్యాల ఎస్ఆర్బిసి కాలనీలో ఉన్న పరివర్తన లైఫ్ సెంటర్ నందు మరియు ఆర్ఎస్ రోడ్లో ఉన్న సెయింట్ లూకా అంధుల పాఠశాల నందు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , నంద్యాల 1 టౌన్ సీఐ సుధాకర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.





# 71 అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతం చేయండి

**-వికసిత్ భారత్ నిర్మాణ్ లో సహకార సంఘాల పాత్ర**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్ ):వికసిత్ భారత నిర్మాణ్ లో భాగంగా జిల్లాలో 71 వ అఖిలభారత సహకార వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకార శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఛాంబర్ లో అఖిలభారత సహకార వారోత్సవాల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య, డ్వామా పిడి జనార్దన్ రెడ్డి, ఇతర సహకార శాఖ అధికారులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ మెరుగైన వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా వివిధ రంగాలలో సహకార రంగాల అభివృద్ధి, సంఘాల విజయ గాధలను తెలియపరిచే లక్ష్యంతో సహకార వారోత్సవాలను ఈనెల 14 నుండి 20 తేది వరకు నిర్వహిస్తూ విజయవంతం చేయాలన్నారు. గత సంవత్సరంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించుకొని భవిష్యత్తుకు కావలసిన ప్రణాళికలను తయారుచేసి అమలు పరచడం, సహకార వ్యవస్థలో జరిగే మార్పులను, నూతన చట్టాలను సభ్యులకు తెలియజేస్తూ ప్రజలలో సహకార, ఉద్యమం పట్ల నమ్మకాన్ని, ఆసక్తిని కలగజేయడం సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ నెల 14 వ తేది సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం, 15వ తేదీ సహకార రంగం నందు నూతన ఆవిష్కరణలు, సాంకేతిక సుపరిపాలన...16వ తేదీ వ్యవస్థాపక, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధి ప్రోత్సహించడంలో సహకార సంఘాల పాత్ర...17వ తేదీ సహకార సంస్థలను వ్యాపార అభివృద్ధి స్థలంగా మార్చడం, 18వ తేదీ సహకార సంఘాల మధ్య సహకారం



పెంపొందించడం, 19వ తేదీ మహిళ, యువత, బలహీన వర్గాల సహకార రంగం... 20వ తేదీ సుస్థిర అభివృద్ధి సాధించుటకు మరియు ప్రపంచ ఆవిష్కరణ దిశగా తీసుకువెళ్లడంలో సహకార సంఘాల పాత్ర... తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ

**-ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ**

నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 .పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ దీపకుంట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర ఓపి విభాగాన్ని మరియు రోగులకు అందుచున్న సేవల గురించి ఆరా తీయడమైనది. ఓపి లో రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. రోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణాన్ని క్రియేట్ చేయవలెనని మరియు రోగులకు మెరుగైన చికిత్స వెనువెంటనే అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది.మాతా శిశు సంరక్షణ వార్డును తనిఖీ చేయడమైనది. మాతా శిశు సంరక్షణ వార్డును ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచవలేనని మరియు కాన్పు నకు వచ్చినటువంటి గర్భిణీ స్త్రీ ని సాధారణ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త తీసుకోవాలని ప్రమాదకర సంకేత లక్షణాలున్నటువంటి గర్భిణీ స్త్రీ ని వెనువెంటనే ఉన్నత రెఫరల్ ఆసుపత్రిని రెఫర్ చేయవలెనని లేనిచో కఠినమైన చర్యలు తెసుకోవడం జరుగుతుందని వైద్యాధికారికి మరియు స్టాఫ్ నర్స్ కు ఆదేశాలు జారీ చేశారు. వ్యాధి నిరోధకాల గదిని తనిఖీ చేయడమైనది మరియు వ్యాధినిరోధకాల టీకాలు సరైన ఉష్ణోగ్రత వద్ద భద్రపరచవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ల్యాబ్ ను తనిఖీ చేయడమైనది. ల్యాబ్ లో వున్నటువంటి రికార్డులను మరియు రిపోర్టులను తనఖీ చేయడమైనది. మరియు మందుల గదిని తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి రికార్డులను తనిఖీ చేయడమైనది.పోర్టల్ ను మరియు పోర్టల్ ను తనిఖీ చేయడమైనది, సిడి కార్యక్రమాన్ని తనఖి చేయడమైనది పోర్టల్ లో అప్లోడ్ చేసేటప్పుడు ఏమైనా నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు మరియు వైద్య ఆరోగ్య సిబ్బందికి హెచ్చరించడమైనది.



# ప్రజా పోరు ధర్నా ను జయప్రదం చేయండి-సిపిఎం.



**పార్టి మండల 3 వ మహాసభలో జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ పిలుపు.**

బేతంచెర్ల నవంబర్, 13(పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల పట్టణంలోని సిఐటియు కార్యాలయం నందు సిపిఎం పార్టీ మండల 3 వ మహాసభ ఎన్. వెంకటరమణ అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది. ముందుగా సిపిఎం పార్టి జెండావిష్కరణను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్. రహంతుల్లా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.నాగరాజులు హాజరయ్యారు. ఈ మహాసభ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, విద్యుత్ ట్రూ చార్జీలు తగ్గించాలని, ఉచిత ఇసుక అమలు చేయాలని, మహిళలు, దళితులపై దాడులు, అత్యాచారలను అరికట్టాలని,ప్రభుత్వ శాఖలలో ఖాళీలు భర్తి చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, రాజ్యాంగ వ్యతిరేక జెమిలి ఎన్నికల ప్రతి పాదనలను విరమించుకోవాలని,కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ అగు,అన్నదాత సుఖీభవ పథకం20 వేలు పెట్టుబడి సాయం వెంటనే రైతులకు ఇవ్వాలని మరియు





స్థానిక సమస్యల పైన సిపిఎం పార్టి ఆధ్వర్యంలో బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర గురువారం (14 వతేది) నాడు ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని,ఈ ఆందోళనలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని సిపిఎం పార్టి మండల3 వ మహా సభలో వారు పిలుపునిచ్చారు. ఈ మండల 3 వ మహాసభలో సిపిఎం పార్టి సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, వి.సుబ్బరాయుడు, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలి

**-సిపిఐ తాలుకా కార్యదర్శి టి. ప్రతాప్,**

**-18వ తేదిన సచివాలయ ముట్టడిని జయప్రదం చేయండి,**

ఆత్మకూరు, నవంబర్ 13పల్లె వెలుగు న్యూస్ పేదలకు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్ల ఇంటి స్థలాన్నికేటాయించినిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేయాలని సిపిఐ తాలుకా కార్యదర్శి టి. ప్రతాప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఇంటిస్థలం, ఇల్లు లేక ఎంతో మంది పేద ప్రజలు బాడుగ ఇళ్ళలలో జీవనం సాగిస్తు బాడుగ కట్టేందుకు కూడా స్థోమత లేక దుర్భరజీవితాలనుఅనుభవిస్తున్నారని అన్నారు.పేద ప్రజలకు పట్టణంలో రెండు సెంట్ల స్థలాన్ని, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్ల స్థలాన్ని కేటాయించిఇల్లునిర్మించుకునేందుకురూ. 5లక్షలుప్రభుత్వంకేటా యించాలని అన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇళ్ల మంజూరు చేసినప్పటికి రూ. 180 లక్షలతో కేటాయించడం వల్ల పేదలు ఇంటి నిర్మాణాన్ని చేపట్టలేక పోయారని, ఇప్పటి ప్రభుత్వం స్పందించి పేదలను దృష్టిలో ఉంచుకొని పేద సొంతింటి కలను నిజం చేయాలని కోరారు. ఈనెల 18న ఇంటిస్థలాలకేటాయింపు, నిర్మాణాలకు మంజూరు చేసే మొత్తాన్ని పెంచాలని కోరుతూ సచివాలయాలముట్టడంకార్యక్రమాన్నిచేపట్టడంజరుగుతుందన





న్నారు. ఈకార్యక్రమానికి పెద్దఎత్తునపాల్గొనివిజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ అహ్మద్ హుశేన్, ఎఐటియుసి నాయకులు చాంద్ బాషా, లాలు, మాబాష, షబ్బీర్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ అప్‌డేట్ కోసం పడిగాపులు



పాములపాడు, నవంబర్ 13, ( నంది పత్రిక ) – :పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా పాములపాడు మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంప్ సోమవారం నుంచి బుధవారం వరకు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆధార్ నమోదు తప్పనిసరి,వారి విద్యార్హత ధృవీక రణ పత్రాల్లో నమోదైన విధంగానే ఆధార్ కార్డుల్లో కూడా పేరు, పుట్టిన తేదీ ఒకే విధంగా ఉండాలని, తప్పులకు అవకాశం లేకుండా వివరాలు నమోదు చేసుకోవాలని, మూడు రోజుల పాటు ఆధార్ క్యాంప్ ప్రజలకు అందుబాటులో ఉంచారు. అయితే వాటిని సద్వినియోగం చేసుకోవడానికి పిల్లల తల్లిదండ్రులు, పెద్దలు, కాలేజీ విద్యార్థులు మార్పులు చేర్పుల కోసం పడిగాపులు కాస్తున్నారు. సిగ్నల్స్ సరిగా లేకపోవడంతో నిరాశతో వేచి చూస్తున్నారు. ఆధార్ కార్డులో చిరునామాల మార్పు, తప్పులను సరిచేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఆధార్ సేవల కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. చిన్నారుల ఫింగర్ ప్రింట్స్, ఫొటోల మార్పులు కోసం వచ్చినవారికి నిరాశములిగిందని చెప్పుకోవచ్చు. ఆధార్ సేవల కోసం వచ్చిన వారు నెట్వర్క్ అంతరాయం ఏర్పడడం వల్ల చిన్నారులు ఎండలో తీవ్ర అవస్థకు గురవుతున్నారు. మండ లంలో మూడు రోజులు ఆదార్ సెంటర్లు జనంతో కిక్కిరిసి పోతున్నాయి. ఆదార్‌లో మార్పు చేర్పుల కోసం ఏర్పాటు చేసిన ఆధార్ సేవలు కోసం ప్రజలు కిటకిట లాడుతున్నాయి. మూడు విద్యార్థుల తప్పులు సవరించేందుకు తల్లిదండ్రులు నానా కష్టాలు పడుతూ వస్తున్నారు. నెట్వర్క్ అంతరాయం వల్ల తల్లిదండ్రులు తమ పనులు, కూలి పనులు వదిలి పెట్టి వచ్చిన వారు నిట్టూర్పుతో వెనుతిరగాల్సి వస్తోంది. కొందరైతే మధ్యా హ్నం భోజనాన్ని కూడా తెచ్చుకుని మరీ కాపలా కాస్తున్నారు. ఆదార్ అప్‌డేట్ కోసం, ప్రజలు పాడే పాట్లు గమనించి మీ సేవా కేంద్రాలను మండలాల్లో పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇసుక డిపోల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 13 . పల్లె వెలుగు న్యూస్ :జిల్లాలోని ఆత్మకూరు, డోన్ నియోజకవర్గాలలో ఇసుక రీచ్ లు లేనందున ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చిన్న తరహా వినియోగదారుల కోసం ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో ఇసుక డిపోలు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆత్మకూరు నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను ఇసుక రూ.884/–లు, డోన్ నియోజకవర్గ ఇసుక నిల్వ కేంద్రంలో టన్ను రూ.744/– చొప్పున ధర నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. సదరు దరఖాస్తు చేసుకునే ప్రైవేట్ వ్యక్తులకు గనుల శాఖ మినరల్ డీలర్ లైసెన్సు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరకు మాత్రమే ఇసుక సరఫరా చేయాల్సి వుంటుందన్నారు.. నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునేవారు స్వంతభూమి, రవాణా వాహన వివరాలు కలిగిన పత్రాలతో ఈనెల 19వ తేదీలోగా నంద్యాల పట్టణం బొమ్మల సత్రం సమీపంలో ఉన్న క్రాంతి నగర్ లోని జిల్లా భూగర్భ గనుల శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి



కర్నూలు బ్యూరో . నవంబర్ 13 .పల్లె వెలుగు న్యూస్ బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదను తక్షణమే సస్పెండ్ చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. కర్నూలు నందలి స్థానిక కలెక్టరు కార్యాలయం ముందు యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పట్నం రాజేశ్వరి మరియు సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మాదాసు నాగరాజు సమాచార హక్కు చట్టం అధ్యక్షులు జయన్న లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ వందల సంఖ్యలో బాల్య వివాహాలు జరుగుతున్న జిల్లా ఐ.సి.డి.ఎస్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ బాల్య వివాహాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన 13 సంవత్సరాల బాలికను ఆదోని పట్టణానికి చెందిన కోండ్రు దస్తగిరి అను అతను వివాహం చేసుకోవడం జరిగిందని ఈ విషయాన్ని జిల్లా ఐ.సి.డి.ఎస్ అధికారి శారద దృష్టికి పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని సరియైన విచారణ జరపలేదని ఆమె తెలిపారు. ఎమ్మిగనూరు సిడిపిఓ కాశమ్మను విచారించి వివాహం కాలేదని చెప్పిందని అందువల్లనే ఆమెను వదిలేసినామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఆదోని టౌన్, ఎమ్మిగనూరు సి.డి.పి.ఓ, లు, ఐ.సి.డి.ఎస్ జిల్లా అధికారి శారదలు కలిసి బాల్య వివాహాలను పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క బాల్యవివాహాలను అరికడతామని,బాలికను చదవనిద్దామని, బాలికను ఎదగనిద్దామని గోడలపై రాసుకునే వ్రాతలు రాతలు గానే మిగులుతున్నాయని ఆచరణలో మాత్రం శూన్యం అని ఆమె అన్నారు.ఐ.సి.డి.ఎస్ అధికారులు 13 సంవత్సరాల బాలికకు వివాహం జరిగిందంటే పట్టించుకోకుండా,చోద్యం చూసుకుంటూ,విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆమె తెలిపారు. బాల్య వివాహాలను పట్టించుకోని జిల్లా ఐ.సి.డి.ఎస్ అధికారి శారదపై ఎమ్మిగనూరు, ఆదోని సి.డి.పి.ఓ లపై సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఐ.సి.డి.ఎస్ అధికారులు ధర్నా దగ్గరకు వచ్చి సమాధానం చెప్పాలని మహిళలు బైఠాయించగా కలెక్టరు కార్యాలయం %ూ.ా%. గారు మహిళల దగ్గరకు వచ్చి కలెక్టరు దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చి ధర్నాను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు భారతమ్మ,కటికె భాను,హుస్సేన్ బి, ఆకుతోట పద్మావతి, ఎలిశమ్మ,ఈరమ్మ దస్తగిరమ్మ, ఖాసింబీ, అమీనాబీ, షేకూన్ బీ, లక్ష్మేశ్వరి, రత్న, జానకి, రాధమ్మ,ఈరమ్మ, రంగమ్మ, సుశీల, మరియమ్మ తదితర మహిళలు పాల్గొనడం జరిగింది.



# పనికిరాని చనిపోయిన వారి జాబుకార్డులు తొలగించండి



కొత్తపల్లి: నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్ :జాతీయ గ్రామీణ ఉపాధీ హామీ పథకంలో జాబుకార్డు కలిగి పూర్తిగా పనికిరాని, చనిపోయిన వారి జాబుకార్డులను తొలగిం చాలని ఏపీఓ హరికృష్ణ సూచించారు. బుధవా రం స్థాని ఎన్ఆర్ఆజీఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎన్ఆర్ఆజీఎస్ పథకంలో జాబుకార్డు ఉండి ఇప్పటిదాక పనికిరాని వారిని, చనిపోయిన వారిని, గ్రామాలలో లేకుండా ఉన్నవారిని గుర్తించి జాబుకార్డులను తొలగించాలని సూచించారు. ఈనెల 22 తేదిలోపు ఇలాంటి వివరాలను గ్రామ సచివాలయాల వద్ద లిస్టు పెడతామని సరిచేసుకోవాలని సూచించారు. అదేవిధంగా 10 ఎకరాల పైన ఉన్నవారి జాబుకార్డులు కూడా తొలగించాలని సూచించారు. గ్రామాలలో కూలీల సంఖ్యను పెంచాలని చెప్పారు. సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఓ రాజునాయక్, సిబ్బంది ఉన్నారు.

## శ్రీ పూదోట మఠం లో కార్తీక పౌర్ణమి పూజలు.

### సామూహిక సత్య నారాయణ వ్రతం - జ్వాలా తోరణం నిర్వహణ శ్రీ పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవనిర్వహణ.



**బేతంచెర్ల నవంబర్ 13(పల్లె వెలుగు న్యూస్** స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక పౌర్ణమి అగు శుక్రవారం ఉదయం, 9 గంటలకు బేతంచెర్ల పట్టణం నందు గల శ్రీ పూదోట లింగావధూత స్వామి వారి ఆశ్రమం ( పూదోట మఠం ) నందు సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతం నిర్వహింతురని పూదోట మఠ భక్త నృందం వారు తెలిపారు. వ్రతంలో కూర్చునే దంపతులు అయ్యా వారితో మాట్లాడి వ్రతంలో కూర్చోవచ్చునని తెలిపారు. అలాగే శుక్రవారం సాయంత్రం 6గంటల 30 నిమిషాలకు పూదోట మఠం నందు జ్వాలా తోరణం వెలిగించి, శ్రీ పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవా కార్యక్రమం నిర్వహింప బడును. జ్వాలా తోరణం అనే ఉత్సవం కార్తీక పౌర్ణమి రోజు జరుపుతున్నామని తెలిపారు. శివ కేశవ భేదం లేని పరం పవిత్రమైన మాసంలో కార్తీక పౌర్ణమి రోజున జరిగే జ్వాలా తోరణదర్శనం చేస్తే సర్వ పాపాలు తొలగి పోతాయని, జ్వాలా తోరణ భస్మం ధరిస్తే భూత,ప్రేత, పిశాచ భాదలన్ని తొలగి పోతాయని,జ్వాలా తోరణం దర్శనం వల్ల మానవులకు, పశు పక్షాదులకు,క్రిమి కీటకాలకు సైతం పునర్జన్మ ఉండదని,ప్రతీతి.కనుక భక్తదులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని శ్రీ స్వామి అమ్మ వార్ల కృపకు పాత్రులు కాగలరని బుధవారం పూదోట మఠం కమిటి మరియు పూదోట మఠం భక్త బృందం వారు తెలిపారు.



## గ్రామీణ ప్రాంతాలలో నిరక్ష రాతస్య పూర్తిగా తగ్గించాలి. ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడుబంగ్లా నవంబర్ 13( నంది పత్రిక) పల్లె వెలుగు న్యూస్**

గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించాలని, అందుకు వివోఏలు ఉల్లాస్ పథకంలో నియమించబడిన వాలంటీర్లు కృషి చేయాలని ఎంపీడీవో గోపికృష్ణ కోరారు. వెలుగు కార్యాలయంలో ఉల్లాస్ పథకంపై ఒక్కరోజు శిక్షణ, అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో నిరక్షరాస్యలను గుర్తించి వారిని అక్షరాస్యులుగా చేయడం లక్ష్యంగా నిర్ణయించారని, ప్రతి పదిమందికి ఒక వాలంటరీని నియమించాలని తెలిపారు. పెద్దలకు చదవడం, రాయడం నేర్పించడంతో పాటు మహిళా చట్టాలపై అవగాహన తదితరు అంశాలు తెలియజేయాలి అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు అక్షరాస్యత, ఆరోగ్యం, పోషకాహారం, నైపుణ్య అభివృద్ధి పెంపొందించాలని అన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రతాప్ మాట్లాడుతూ సంఘాల్లోని మహిళలను నిరక్షరాస్యలుగా ఉన్న వారిని గుర్తించాలన్నారు. పరిశుభ్రత పిల్లల పెంపకం చట్టాలు మా ఇంటి మహాలక్ష్మి డిజిటల్ అక్షరాస్య మొదలైన పాఠలను నాలుగు నెలలు నేర్పించాలని అన్నారు. ఏపీఎం అమ్మమ్మ మాట్లాడుతూ చదువు నేటి మహిళకు ఆయుధం లాంటిదని మనం ఎలా బతకాలి అనేది విద్యనేర్పిస్తుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఐసిడిఎస్ సూపర్వైజర్ సీసీలు, విజయలక్ష్మి, బి. నాగేశ్వరరావు, గాంధీ, జి నాగేశ్వరావు, దేవ పాల్, దన్ సింగ్ నాయక్, వివో ఏలు పాల్గొన్నారు.

## సచివాలయాల ముట్టడిని విజయవంతం చేయండీ



**కొత్తపల్లి: నవంబర్ 13పల్లె వెలుగు న్యూస్** ఈనెల 18 వతేదిన మండలంలోని గ్రామాలలోని సచివాలయాల ముట్టడిని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వెంకటశివుడు కోరారు. బుధవారం మండలంలోని సింగరాజుపల్లె గ్రామంలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని పేదప్రజలకు 3 సెంట్లు ఇంటిస్థలం ఇచ్చి ఇంటినిర్మాణాలు చేయాలని కోరారు. ఈ విషయంపై ఈనెల 18 వతేదిన అన్ని గ్రామ సచివాలయాలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యక్తిగత అర్జీల సమర్పణచేసి సచివాలయాల వద్ద ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరారు.

# నవంబర్ 14 తేదీ ప్రజా సమస్యలపై జరుగుతున్న ప్రజా పోరులో పాల్గొనండి.







**బేతంచెర్ల నవంబర్ 13పల్లె వెలుగు న్యూస్**

పాలక ప్రభుత్వాలు అను సరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 14వ తేదీ బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర జరుగు ప్రజా పోరు ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బేతంచెర్ల పట్టణ ప్రజలకు పట్టణ కార్యదర్శి వైబి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, మండల కార్యదర్శి మధు శేఖర్ పిలుపునిచ్చారు . పట్టణం నాయకులు బి రామాంజనేయులు, రాజబాబు ఆధ్వర్యం లో బేతంచర పట్టణంలోని సంత మార్కెట్, కోటపేట, అంగళ్ళబజారు తదితర కాలనీలలో ప్రజా పోరులో భాగంగా ప్రజా సమస్యలపై సిపిఎం ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టి నాయకులు మాట్లాడుతూ,కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో, అధిక ధరలు, నిరుద్యోగం,మహిళలు, చిన్నారులపై అత్యాచా రాలు దళితులపై దాడులు తీవ్రంగా జరుగుతున్నాయని,వీటి నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి జమిలి ఎన్నికలు ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజ్యమేలుతున్నారనివారన్నారు .తెలుగుదేశం పార్టి,ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి,అధి కారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత పెట్టుబడి సహాయం, తల్లికి వందనం మహిళలకు ఉచిత బస్సు, డీఏస్సీ, ప్రభుత్వ ఉద్యోగాలు వీటిపై నాన్చుడు ధోరణి అవలంబిస్తుందని, నిన్న ప్రకటించిన బడ్జెట్లో వీటికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించ లేదని ప్రజలు యువకులు నిరాశక్తితో ఉన్నారని అన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఇటీవల తుపానులో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని, స్థానిక సమస్యలు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 14వ తేదీన జరిగే తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను ప్రజలు కార్మికులు, యువకులు, రైతులు,మేధావులు పాల్గొని జయప్రదం చేయవల సిందిగా సిపిఎం పార్టీ ప్రజా పోరు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు కే. మధు, ఎన్. వెంకటేష్ నాయక్ చిన్న వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, కే.రాజబాబు, టింగు, పెద్ద నరసింహ, యువరాజు, రాజు , కావేటి,కే. మోహన్, చిన్న వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

### జిల్లా నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి. వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం.



**నందికొట్కూరు నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్**

15 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వయోజనులైన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి ఉల్లాస్ వాలంటీర్లకు సూచించారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోనే మండల సమైక్య పొదుపు భవన్ నందు ఉల్లాస్ వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో వయోజనులైన నిరక్షరాస్యులను గుర్తించాలని, గుర్తించిన పదిమందికి ఒక్కొక్క వాలంటరీ అక్షర జ్ఞానం నేర్పించాలని జిల్లా నోడల్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి , ఎంఈఓ సుభాన్, ఎంపీడీవో సుబ్రహ్మణ్య శాస్త్రి వాలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ, అనురాధ, జిల్లా సమైక్య అధ్యక్షురాలు మార్తమ్మ, ఏపిఎం శ్రీనివాసులు, సీసీలు రమణయ్య, దాస్ కృష్ణమూర్తి, మరియు వివిధ గ్రామాల వాలంటీర్లు పాల్గొన్నారు.


## సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలం నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్** లోక కల్యాణం కోసం దేవస్థానం (13.11.2024) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.

కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి.

ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.



కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## సాయిశ్వరుడి హత్య కేసు లో బైరెడ్డి కుటుంబానికి భారీ ఊరట.

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నిర్దోషిగా తీర్పు. కేసులో 9 మందికి క్లీన్ చిట్ నందికొట్కూరు లో బైరెడ్డి అభిమానుల భారీ సంబరాలు.

**నందికొట్కూరు, నవంబర్ 13(పల్లె వెలుగు న్యూస్**

గత 11 సంవత్సరాల క్రితం కర్నూల్ పట్టణంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సాయి ఈశ్వర్ హత్యకు గురైన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మరో 9 మందిపై కర్నూల్ పట్టణంలోని త్రి టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కావడం జరిగింది. సాయిశ్వరుడి హత్య కేసు పై బుధవారం విజయవాడలోని ప్రజాప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఇచ్చిన తీర్పుతో బైరెడ్డి కుటుంబానికి భారీ ఊరట లభించింది. ఈ కేసులో సరైన సాక్షాధారాలు లేనందువల్ల మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి తో పాటు మాజీ శాప్ చైర్మన్ ,వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వీరితో పాటుగా మరో తొమ్మిది మందిపై క్లిన్ చిట్ రావడంతో నియోజవర్గంలోని బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులు బాణసంచ పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. నందికొట్కూర్ పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు తమ నేతపై నమోదైన కేసులో నిర్దోషిగా కోర్టు తీర్పు ఇవ్వడంతో కేక్ కట్ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జబ్బర్, అబూకర్, తులసి రెడ్డి, ఉస్మాన్ భాష. చింత విజ్జి, మార్కెట్ రాజ్, మరియు వైఎస్ఆర్సిపి అభిమానులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని అవివాహిత మృతి



**నవంబర్ 13పల్లె వెలుగు న్యూస్ -వెలుగోడు :** ఉరి వేసుకుని అవివాహిత జిల్లెల పుష్ప (19) మృతి చెందినట్లు వెలుగోడు ఎస్ఐ విష్ణు నారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వెలుగోడు పట్టణ ఎస్సీ కాలనీకి చెందిన లేట్ నరసింహులు, జ్యోతి దంపతుల కుమార్తె జిల్లెల పుష్ప అని అన్నారు. మృతురాలు తల్లి జ్యోతి బుధవారం బంధువుల ఇంటికి వెళ్లినట్టు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేని కారణంగా ఉరి వేసుకొని జిల్లెల పుష్ప (19) మృతి చెందినదని తల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అన్నారు. ఉరి వేసు కోవడానికి కారణాలు ఇంకా తెలియదని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండాలి



**కొత్తపల్లి: నవంబర్ 13 పల్లె వెలుగు న్యూస్**

గ్రామాలలో ప్రజలు గొడవలకు, అల్లర్లకు దూరంగా ఉండాలని ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్కుమార్ రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ ఎం.కేశవ సూచించారు. మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో సీఐ సురేష్ కుమార్ రెడ్డి, బావాపురం గ్రామంలో ఎస్ఐ కేశవ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు శాంతిని ప్రతి రూపాలన్నారు. అలాంటి గ్రామాల్లో ప్రజలు గొడవలకు, అల్లర్లకు, ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో పేకాట ఆడటం, నాటుసారా క్రయ విక్రయాలు చేయడం చట్టరిత్యా నేరమన్నారు. అటువంటివి జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గుట్కా, పాన్పరాక్, ఖైనీ వంటి ఎక్కడా అమ్మకూడదని సూచించారు. చిన్న పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇవ్వకూడదన్నారు. లైసెన్స్ లేకుండా ఎవ్వరు వాహనాలు నడపకూడదన్నారు. అలా చేస్తే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారు అవుతారని అటువంటి వారికి శిక్ష తప్పదన్నారు.




## నాగటూరు వైసిపి ఉప సర్పంచ్ హుస్సేనయ్య టిడిపిలో చేరిక.



**నందికొట్కూరు నవంబర్ 13 ( నంది పత్రిక ) పల్లె వెలుగు న్యూస్**

నందికొట్కూరు మండల పరిధిలోని నాగటూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్, ఉప సర్పంచ్ హుస్సేనయ్య ఆయనతోపాటుగా వార్డు సభ్యులు మరి వైసీపీ కార్యకర్తలు బుధవారం అల్లూరు గ్రామంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి నేత మండ్రా శివానంద రెడ్డి వారిని కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నాగటూర్ ఉప సర్పంచ్ ఉసేనయ్య, వార్డు సభ్యులు చింతామణి, సాత్రి ఏసన్న, మరియు నాయకులు చిన్న యేసు లతో కలిసి టిడిపి నేత మండ్రా శివానందరెడ్డి కి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వైసీపీని వీడి టీడీపీ చేరిన వారిలో మునిస్వామి, మత్తయ్య, వెంకటేశ్వర్లు, సుశీలమ్మ, మేరమ్మ, ఈశ్వరమ్మ, మరియమ్మ, జాషువా, ప్రభాకర్, నరసింహుడు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పుల్లారెడ్డి, వంశి మోహన్, నబి సాహెబ్, శేఖర్, హరికృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాలయ్య సినిమాకి అ టైటిల్ ఫిక్స్.. మాస్



ఒకవైపు సంక్రాంతి దగ్గరపడుతుండటంతో బాలయ్య '%చీదీఖ% 109'టీమ్ నుండి కనీసం టైటిల్ అనౌన్స్ కూడా కాకపోవడంతో ఫ్యాన్స్ తీవ్ర నిరాశకి గురయ్యారు. ఈ క్రమంలోనే టైటిల్ టీజర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే అ అప్డేట్‌లోని విషయం ఇంకా అనౌన్స్ కాకముందే అందులోని విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఇంతకీ అదేంటంటే.. గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కొన్నేళ్లుగా అపజయమెరుగకుండా వరుస భారీ విజయాలతో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం తన 109వ చిత్రం %చీదీఖ%109 కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లితో చేతులు కలిపారు. ఈ సినిమాపై ఎటువంటి అంచనాలు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదుచూస్తున్న చిత్రమిది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ విశేషంగా ఆకట్టుకోగా.. తాజాగా మేకర్స్ మాసివ్ అప్డేట్‌ని వదిలారు. దీపావళికి ఇస్తామన్న ఈ అప్డేట్‌ని ఎప్పుడు ఇవ్వబోతోంది తెలుపుతూ.. మేకర్స్ ఓ పవర్ ఫుల్ పోస్టర్‌ని వదిలిన విషయం తెలిసిందే. అయితే అ అప్డేట్ ఇంకా అనౌన్స్ కాకముందే అందులోని విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది ఇంతకీ అదేంటంటే..

ఇటీవల మేకర్స్ కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా, నవంబర్ 15న ఉదయం 10 గంటల 24 నిమిషాలకు %చీదీఖ%109 టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అయితే ఈ సినిమాకు సర్కార్ సీతారామ్, డాకూ మహరాజ్, వీరమాస్ ఇలా అనేల టైటిల్స్ టీమ్ పరిశీలించారని తెలిసిందే. కాగా, ఫైనల్‌గా 'డాకూ మహరాజ్' అనే టైటిల్ పవర్ఫుల్‌గా, కొత్తగా బాగుంటుందని టీమ్ డిసైడ్ చేసిందని సమాచారం. సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్న ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అయ్యి డిసెంబర్‌లో ఫస్ట్ కాపీ చేతికి రావాల్సి ఉంది. కానీ.. డైరెక్టర్ బాబీ ఆ డెడ్ లైన్ రీచ్ కాలేకపోయాడట. ప్రస్తుతం ఇంకో రెండు, మూడు కీలక భాగాలను షూట్ చేయాల్సి ఉంది. దీంతో మూవీ టీమ్ ఎలాంటి అప్డేట్స్ ఇవ్వలేకపోతుంది. మరోవైపు బాలయ్య.. బోయపాటి డైరెక్షన్‌లో 'అఖండ తాండవానికి' సిద్ధమవుతున్నాడు. ఆహా ఆన్‌స్టాపబుల్ 4తో దూసుకుపోతున్నాడు.

# బాలీవుడ్ రిచెస్ట్ ఫ్యామిలీ.. ఒకప్పుడు జ్యూస్‌లు అమ్మేవారు



దేశంలోనే అత్యంత సంపన్నులైన యాక్టర్స్, ప్రొడ్యూసర్స్ బాలీవుడ్‌లో చాలా ఎక్కువ. అయితే ఇందులో చాలా మంది పేద, మిడిల్ క్లాస్ జీవితాల నుండి వచ్చిన వారే. ఇప్పుడు బాలీవుడ్‌లోనే రిచెస్ట్ ఫ్యామిలీ ఒకప్పుడు జ్యూస్‌లు అమ్మిందని మీకు తెలుసా? ఇంతకీ అ ఫ్యామిలీ ఏది అంటే..

బాలీవుడ్.. ఎవరికి నచ్చిన, నచ్చకపోయినా కొన్ని దశాబ్దాలు భారతీయ చిత్ర సీమని ఏలుతున్న ఇండస్ట్రీ. ఇప్పుడు కాస్త సౌత్ డామినేషన్ పెరిగిపోయిన పరోక్షంగా దీనిని కూడా క్యాష్ చేసుకుంటదని చాలామందికి తెలియదు. ఇదంతా పక్కనపెడితే దేశంలోనే అత్యంత సంపన్నులైన యాక్టర్స్, ప్రొడ్యూసర్స్ బాలీవుడ్‌లో చాలా ఎక్కువ. అయితే ఇందులో చాలా మంది పేద, మిడిల్ క్లాస్ జీవితాల నుండి వచ్చిన వారే. ఇప్పుడు బాలీవుడ్‌లోనే రిచెస్ట్ ఫ్యామిలీ ఒకప్పుడు జ్యూస్‌లు అమ్మిందని మీకు తెలుసా? ఇంతకీ అ ఫ్యామిలీ ఏది అంటే..

హురున్ రిపోర్ట్.. అంతర్జాతీయంగా క్రెడిబిలిటీ కలిగిన సంస్థ దేశంలోనే ప్రముఖ విభాగాల్లోని సంపన్నమైన వ్యక్తులు, సంస్థలను ప్రతి ఏడాది ప్రకటిస్తుంది. అయితే సంస్థ ఈ ఏడాది ప్రకటించిన రిపోర్ట్ ప్రకారం బాలీవుడ్‌లోని రిచెస్ట్ ఫ్యామిలీగా చోప్రా, కపూర్స్, ఖాన్స్, బచ్చన్స్ ఓ నిలవలేదు. మరి ఎవరంటే.. టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ ఫ్యామిలీ. ఒకప్పుడు జ్యూస్‌లు అమ్మిన ఈ ఫ్యామిలీ అంచలంచలుగా ఎదిగి రూ.10,000 కోట్ల ఆస్తులను కూడగట్టుకున్నారు.

ఈ ఆస్తుల్లో సమకూర్చడంలో సింహ భాగం భూషణ్ కుమార్ కి చెందుతుంది. ఈ కుటుంబంలో భూషణ్ కుమార్ భార్య దివ్య ఖోస్లా కుమార్, ఇద్దరు సోదరీమణులు తులసి కుమార్, ఖుషాలి కుమార్, మేనమామ కృష్ణ కుమార్ కుటుంబం ఉన్నారు. భూషణ్ కుమార్ తండ్రి గుల్షన్ కుమార్ ఈ కంపెనీని ప్రారంభించడం గమనార్హం. చిత్ర పరిశ్రమలోకి రాకముందు గుల్షన్ కుమార్ ఢిల్లీ వీధుల్లో పండ్ల రసాలు అమ్మేవాడు. సినిమా పాటల క్యాసెట్లు దుకాణం భూషణ్‌కి దక్కడంతో అతని అదృష్టం మారిపోయింది. అక్కడ నుంచి తన రికార్డ్ లేబుల్‌ని ప్రారంభించి ఈరోజు ఇండస్ట్రీకి రారాజుగా మారాడు.

# 'కంగువా' స్పెషల్ షోకు సర్కారు అనుమతి.. కానీ



దర్శకుడు సిరుత్తై శివ - హీరో సూర్య కాంబినేషన్‌లో రూపొందిన 'కంగువా' చిత్రం ఈ నెల 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న నేపథ్యంలో అదనపు ఆట (స్పెషల్ షో)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రోజూ ప్రదర్శించే నాలుగు ఆటలతో పాటు అదనంగా మరో ఆట వేసేందుకు అంగీకారం తెలిపింది. అయితే, తొలి షో ఉదయం 9 గంటలకు, చివరి ఆట అర్ధరాత్రి 2 గంటల్లోపు ప్రదర్శించుకోవచ్చని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ ్ఞనవేల్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ సహా ఏకంగా పదికిపైగా భాషల్లో విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్పెషల్ షో ప్రదర్శనకు అనుమతివ్వాలంటూ నిర్మాణ సంస్థ చేసిన విజ్ఞప్తికి తమిళ నాడు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఒక్క రోజు మాత్రమే అదనపు ఆట ప్రదర్శించుకునేందుకు అనుమతిచ్చింది.

ఇటీవల ఏ సినిమాకు కూడా తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి ఇవ్వలేదు. ఒక థియేటర్‌లో బెనిఫిట్ షో జరిగిన యాక్సిడెంట్ తర్వాత, తమిళనాడు ప్రభుత్వం అదనపు షోలకు అనుమతి నిరాకరిస్తూ వస్తోంది. పెద్ద హీరోలు రజనీకాంత్, కమల్ హాసన్, విజయ్ వంటి వారి సినిమాలకు కూడా అదనపు షోలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. ఇంతకు ముందు వచ్చిన విజయ్ 'ది గోట్' సినిమాకు మాత్రం ఉదయం 9 గంటల ఆటలకు అనుమతి ఇచ్చారు. ఇప్పుడు సూర్య సినిమాకు ఉదయం 9 గంటల ఆటతో పాటు రాత్రి 2 గంటల లోపు మరో ఆటను ప్రదర్శించుకునేలా అనుమతి ఇవ్వడం విశేషం. అయితే, అనుమతి ఇచ్చినప్పటికీ అది ఒక్క రోజుకే పరిమితం



చేయడం గమనార్హం. అలాగే ఎర్లీ మార్నింగ్ షోలకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు.

ఇదిలా ఉంటే, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రం 'కంగువా' (%ఖుఅస్త్రబఋ%) తొలి ఆట తెల్లవారు జామున 4 గంటలకే ప్రదర్శించనున్నారు. తమిళనాడులో మాత్రం ఇలాంటి అనుమతి లభించలేదు. ఈ ఒక్కరోజు అనుమతి ఇవ్వడానికి కూడా కారణం విజయ్ పెట్టిన పార్టీనే అని తెలుస్తోంది. ప్రభుత్వాలు సరిగా పనిచేయడం లేదని, అందుకే తను పార్టీ పెట్టాల్సి వస్తుందనేలా విజయ్ చేసిన కామెంట్స్‌తో.. ఇకపై సినిమాల విషయంలో, అందులోనూ స్టార్ హీరోల సినిమాల విషయంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలను సడలించే ప్రయత్నం చేస్తోంది. సూర్య 'కంగువా' సినిమాతో ఆ సడలింపులు మొదలయ్యాయి.

# ముంబైలో అ సినిమా ప్రమోషన్స్.. తెలుగులో మాత్రం నిల్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ (%ఖుతీబఅ ుఎయ%) మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్ మెంట్స్, %ూా=ు% ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా (%వీఖ్ఞుఝ%) ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ దేశవ్యాప్తంగా బాగానే జరుగుతున్న తెలుగు రాష్ట్రాల్లో మాత్రం సరైన రెస్పాన్స్ కరువైంది. ఇంతకీ ఏమైందంటే..




పాన్ ఇండియా రిలీజ్ నేపథ్యంలో 'మట్కా' హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ముంబైలో ప్రమోషన్స్ చేస్తూ బిజీగా ఉన్నాడు. మరోవైపు తెలుగులోనూ ఈ సినిమాకి తెలుగులోనూ భారీగా థియేటర్లు కేటాయించారు. కానీ.. ఈ సినిమాకి అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా సరైన రెస్పాన్స్ కనిపించటం లేదు. వరుణ్ గత చిత్రాల ఎఫెక్ట్ ఈ సినిమాపై కనిపిస్తున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ లో కూడా కేవలం 10% బుకింగ్స్ మాత్రమే జరిగాయి. ఆన్‌లైన్‌లో స్క్రీన్స్ అన్ని ఖాళీగా కనిపిస్తున్నాయి. కాగా వరుణ్ ఈ సినిమాలో నాలుగు షేడ్స్‌లో కనిపిస్తున్నాడు. మౌత్ టాక్ బాగుంటే ఈ సినిమా సూపర్ హిట్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయి.

మట్కా' పీరియాడిక్ డ్రామాగా సిద్ధమైంది. వరుణ్ నాలుగు భిన్నమైన గెటప్పుల్లో కనువిందు చేయనున్నారు. రతన్ ఖత్రి అనే గ్యాంబ్లర్ స్టోరీని ఆధారంగా చేసుకొని ఫిక్షనల్ కథ సిద్ధం చేశామని దర్శకుడు చెప్పారు. "వాసు అనే వ్యక్తి ప్రయాణమే ఈ కథ. 1958లో చిన్నతనంలోనే శరణార్థిగా బర్మా నుంచి వైజాగ్‌కు వస్తాడు. అక్కడి నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ 'మట్కా' కింగ్‌లా ఎలా మారాడనేది కథ".



# ఆస్కార్ బరిలో 'లాపతా లేడీస్'.. ఊహించని మార్పు



మాజీ భార్య కిరణ్‌రావు దర్శకత్వం వహించిన 'లాపతా లేడీస్' 2025 ఆస్కార్‌కు మన దేశం నుంచి అధికారికంగా ఎంపికైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మేకర్స్ 'ఆస్కార్ క్యాంపెయిన్' షురూ చేశారు. దీంతో అమెరికాలో 'లాపతా లేడీస్' జోరు కొనసాగుతోంది. అయితే ఈ క్రమంలోనే ఒక ట్విస్ట్ ఏర్పడింది. ఇది ఈ సినిమా ఫ్యాన్స్ కి నచ్చట్లేదు. కానీ.. మేకర్స్ తప్పదంటున్నారు. ఇంతకీ ఏమైందంటే..

ఆస్కార్ బరిలో ఉన్న సినిమాలకి 'ఆస్కార్ క్యాంపెయిన్' అనేది చాలా ప్రధానం. 'ఆర్ఆర్ఆర్' సినిమా కి కూడా రాజమౌళి టీమ్ కొన్ని కోట్లు ఖర్చుపెట్టి 'ఆస్కార్ క్యాంపెయిన్' నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా న్యూయార్క్‌లో స్పెషల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీర్ ఖాన్, కిరణ్ రావులతో పాటు చెఫ్ వికాస్ ఖన్నా పాల్గొని సందడి చేశారు. అయితే అమెరికన్ జ్యూరీకి అర్ధమయ్యే విధంగా ఈ సినిమా టైటిల్ ని లాస్ట్ లేడీస్ గా మార్చారు. దీంతో అభిమానులు కాస్త వ్యక్తం చేసిన మేకర్స్ మాత్రం తప్పదంటున్నారు. అఫీషియల్ గా లాస్ట్ లేడీస్ పేరుతో మరో పోస్టర్ ని విడుదల చేశారు. ఏదిఏమైనప్పటికీ ఈ సినిమా ఆస్కార్ వేదికగా జయకేతనం అందరు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

ఈ ఏడాది సెప్టెంబర్ లో ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 12 మందితో కూడిన జ్యూరీ ఈ సినిమాను ఆస్కార్‌కు ఎంపిక చేసింది. దీనికి అస్సామ్ చెందిన దర్శకుడు జాహ్ను బారువా నేతృత్వం వహించారు. ఆయన ఈ చిత్రాన్ని ఎంపిక చేయడానికి గల కారణాన్ని వివరించారు. 'జ్యూరీ అన్ని రంగాల్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే సరైన చిత్రాలను చూడాలి. ముఖ్యంగా లాపతా లేడీస్ భారతదేశ సామాజిక వ్యవస్థలు, నైతికతను చాటిచెప్పింది. భారతీయతను గొప్పగా చూపారు. అందుకే నామినేట్ అయిన 29 చిత్రాల్లో మేము దీన్ని ఎంపిక చేశాం. ఇది కేవలం ఒక్క రోజులో ఒకరు తీసుకున్న నిర్ణయం కాదు.. 8 రోజుల పాటు జ్యూరీ సభ్యులందరూ చర్చించుకొని 'లాపతా లేడీస్'ను ఎంపిక చేశాం' అని జాహ్ను బారువా అన్నారు.




# మరో మగాడే లేనట్లు.. మా నాన్నే కావాలా.. నటిపై స్టెప్ డాటర్ ఫైర్



టెలివిజన్ నటి రూపాలీ గంగూలీ సారాభాయ్ వర్సెస్ సారాభాయ్, అనుపమ అనే సీరియల్స్‌తో ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో 'ప్రేమంటే ఇంతే' అనే సినిమాలో కూడా ఒక కీలక పాత్రలో నటించింది. టెలివిజన్ ఇండస్ట్రీలోనే రిచెస్ట్ నటిగా రూపాలీ రికార్డ్ క్రియేట్ చేసింది. 2013లో వ్యాపారవేత్త అయిన అశ్విన్ కె వర్మను వివాహం చేసుకుంది. అయితే అప్పటికే అశ్విన్‌కు పెళ్లి అయ్యి ఒక కుమార్తె కూడా ఉంది. ఆమె పేరే ఇషా. రూపాలీని పెళ్లి చేసుకోవడానికే అశ్విన్.. మొదటి భార్య స్వప్నకు విడాకులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

అశ్విన్‌కు రూపాలీ జంటకు ఒక బాబు ఉన్నాడు. నిత్యం సోషల్ మీడియాలో ఆమె తన కుటుంబంతో కలిసి దిగిన ఫోటోలను రూపాలీ షేర్ చేస్తూ ఉంటుంది. అయితే రూపాలీ గురించి అశ్విన్ మొదటి భార్య కూతురు అయినా ఇషా ఒక వీడియోలో సంచలన వ్యాఖ్యలు చేసింది."నా తండ్రిని ఆమె దూరం చేసింది. నా తల్లికి అన్యాయం చేసింది. పెళ్లి అయిన మగాడితో సంబంధం పెట్టుకొని నా కుటుంబాన్ని విడగొట్టింది. బలవంతంగా నా తండ్రి చేత విడాకుల పత్రాలపై సంతకం చేసేలా చేసింది. రూపాలీ కోసమే మా నాన్న మలేషియా వదిలి ఇండియాకు వెళ్ళిపోయాడు. మరో మగాడే లేనట్లు.. పెళ్లి అయిన మగాడితో సంబంధం పెట్టుకోవడం తప్పు" అంటూ మాట్లాడింది. ఈ వీడియో నెట్టింట పెద్ద దుమారాన్నే రేపింది. ఈ వీడియోపై రూపాలీ కూడా సీరియస్ అయ్యింది. ఇషాపై రూ. 50 కోట్లకు పరువు నష్టం దావా వేస్తూ లీగల్



నోటిసులు పంపించింది. దీంతో ఇషా ఆ వీడియోను డిలీట్ చేయడమే కాకుండా.. తన ఇన్‌స్టా అకౌంట్‌ను ప్రైవేట్‌లో పెట్టింది. బాలీవుడ్‌లో ఇప్పుడీ వ్యవ హారం హాట్ టాపిక్‌గా మారింది.